# కమ్మవారి చరిత్ర

కృతికర్త:

సూర్యదేవర రాఘవయ్య చౌదరి,

కొల్లూరు.

నరేంద్రనాథ సాహిత్య మండలి

తణుకు :: ఆంధ్రప్రదేశ్

1973

305.6
శన-3
C22463

శ్రీ కాట్రగడ్డ బ్రహ్మయ్యగారిచే
శ్రీ లక్ష్మీ ప్రెస్, గుంటూరు - 1
నందు ముద్రింపబడినది.



శ్రీ ముళ్లపూడి తిమ్మరాజు గారు.

# విషయ సూచిక


1. గుణకర్మలచే వర్ణవిభాగము + 16
2. క్షత్రియ లక్షణములు 19
3. శూద్ర ఉపనయనాధికారము + 21
4. శూద్ర వేదార్హత + 25
5. కమ్మవారు : ఉపనయనము 30
6. పుట్టుకచే వర్ణవిభాగము + 39
7. కాకతీయులు 51
8. చాగివారు 60
9. ధర్మశాస్త్రములు : శూద్రులు 65
10. కమ్మవారు : చౌదరి 71
11. గోత్రములు 75
12. కమ్మవారి చరిత్రల విమర్శనము 78
13. అరిస్టాకర్సి ఆఫ్ సదరన్ ఇండియా 84
14. ఆంధ్రుల చరిత్రము 89
15. ఆంధ్ర క్షత్రియులు : వాదోపవాదములు 92


ఈ విషయసూచికలో + గుర్తుగల విషయములకు ప్రమాదముచేతల పేర్లు ముద్రింపబడి యుండలేదు.



స్వర్గీయ :
శ్రీ ముళ్ళపూడి నరేంద్రనాధ్‌చౌదరి

# కృతి సమర్పణము

గండరగండ గండభేరుండ వుద్దండపులితలాటరాయ విపక్షగోత్రాబ్ధిచంద్రోదయ కరవాలభైరవ మహిమతోఘోడీకరవాలభయిరవ దుష్టగోపగోకులమారిమర్దన విశాపట్టణతలగుండగండర నడుమనీపెక్కెండ్రునాయంకులునక్కెత్తురగండకటకహానిబ్బరగండసప్తదివిశూరకార కదనప్రసంగ విప్రక్షవంశవర్ధన ఒరయూరినరేంద్రుని శ్రీపాదపద్మారాధక, కటకంబులో ఏనుంబగలు దప్పితారాతి ధూమకేతి హితహేతి వాడిశిరంబులుగోసి ఆగొండుగులకు విఘట్టితంబులైన గుబ్బలుగజేసి అత్తలూరి బయళ్ళ ఏనుగ ఘటంబులతో తలపడి వాటికవచంబులువైచి ఆగొండుగులకు పట్టువిలాసంబులుగానొనర్చి ఆచీటిపీర్ణకార్య శ్రీ దేవనారాయణునకు వేదుకల గంగిగోవుల జట్టువిడిచిన శ్రీసంపద మెట్టిదనిన వెండికోర తాంబూలంబును పమిడికోరశాసయు కనదండఅందలంబులున్నూ హనుమంతుపడి గాధిపులయి వెలసినసూర్యదేవర తిమ్మభూపాలు బిరుదావళి ప్రసిద్ధి "జ"యునుచు పొగడ్తగాంచిన పద్మవంశ సంజాతులు కమ్మకులచంద్రులు అస్మజ్జనకులునగు సూర్యదేవర నాగయ్యచౌదరిగారికిని యలమంచలివంశ సంజనితయు మదీయ జనని

యునగు రుక్మిణాంబగారికిని చంద్రునకు నూలుపోగను నటుల యీగ్రంథమును భక్తితో సమర్పించుకొను చున్న కృతికర్త

సూర్యదేవర రాఘునయ్యా చౌదరి.

# వి జ్ఞ ప్తి

చ॥ అలఘుతరార్కవంశకలశాబ్ధిశశాంకులుసర్వలోకపూ
జ్యులునగుపార్థివుల్ తమవిశుద్ధ చరిత్రముచేతబండువె
న్నెలగతిలోకమెల్లెడ లనింపినతోరపు కీర్తికియ్యెడన్
గలుషమొకింతనా వలనగల్గిన చోనికనన్నుగాల్పనే॥

పాఠక మహాశయులారా !

కమ్మవారాదినుండియు శూద్రవృత్తులు లేక యాయుధోపజీవులై యవక్ర విక్రమములతో రాజ్యపాలనాది క్షత్రియోచిత ధర్మముల నిర్వర్తించుచుండిరని నేను చాల కాలముక్రిందటనే పెద్దలవలన వినుట తటస్థించెను. దానినిబట్టి వారు క్షత్రియులే కాబోలునని యెంచుచుంటిని. కాని యిటీవల చరిత్రకారులు కొందరు వారినిశూద్రులుగ వర్ణించుటజూడనాకు సందేహము గల్గి యీరెంటియందేది సత్యమని పరిశోధింపగడంగితిని. నేనందునకు జాలిన వాడననిగాదు. నాయుత్సాహమును పట్టుదలయు, నాయసమర్థతా చైతన్యమును తలయెత్తనీయవయ్యెను. కొంతకాలము నిస్సహా

యుడనై క్రమ్మరితిని. గాని, శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారి యాంధ్రుల చరిత్ర, రెండవభాగము వెలువడి నాకు మిగుల సహాయ మొనర్చినది. నాపరి శోధనములను కొనసాగించి కమ్మవారిని శూద్రులుగ వర్ణించిన వ్రాత లసంగతములని వ్యక్తీకరించినది. ఈపరిశోధనలఫలితములను మీకు గ్రంథరూపమున సమర్పించుకొన వలయునను నభిలాషనన్ను జాలకాలము నుండియు బ్రేరేచుచుండెనుగాని కొన్ని యిబ్బందులచే దానిని నెరవేర్పలేక పోతిని. భగవదనుగ్రహము వలన నేటికది సాధ్యమైనందునకు సంతసించుచున్నాను సావధానులరై చిత్తగింతురుగాక.


ఈ చరిత్రము నచ్చువేయుటకు ప్రెస్ వారికి యిచ్చిన పిమ్మట కమ్మవారిని గురించి న్యాయముగా వ్రాసినవ్రాతలు కొన్ని వెలువడినవి. గాని యప్పటికే కొంతకూర్పు పూర్తియగుటచే వానిని పాఠక మహాశయుల యెదుట నుంచుకొనజాలనైతిని. మరియు నీ చరిత్రమునందు కమ్మకుల సంభవుల ప్రత్యేక చరిత్రముల నచ్చునకగు వ్రయమునకు జంకిచేర్చలేదు. ఈ కార

ణముచేతనే సందర్భానుసారముగా నచ్చటచ్చట ప్రమాణముగా చేర్పఁబడిన శాసనములను సంపూర్ణముగా నుద్ధరింపలేదు. అవి దొరకు తావులను మాత్రముదాహరించితిని. పాఠకులు మన్నింతురుగాక. మునుముందు శ్రీమంతులు విద్యావంతులు నగువారి తోడ్పాటుతో నీకమ్మవారి చరిత్రమును లోపములు లేకుండ సువిపుల రూపముతో ప్రచురింప గలవని నమ్ముచున్నాను.

పండితులకు సయితము దురవగాహముగ నుండిన యాంధ్రుల చరిత్రమును పామరులు గూడ గ్రహింప వీలగు రూపముతో రచియించిన శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారు నాకృతజ్ఞతా పూర్వవందనములకు ప్రథమ పాత్రము. వీరిగ్రంథము నా కొనర్చిన సహాయమును పైన ప్రశంసించియున్నాను. ఇతర చరిత్రకారుల నుండికూడ నాకు కొంతసహాయము లభించినది. దానిని కృతజ్ఞతతో నందుకొంటినని తెలియజేయు సంతసముగుచున్నది. మరియు లేఖకప్రమాద జనితదోషముల సవరించి ముద్రణమున నాకు సాయమొనర్చిన శ్రీలక్ష్మి

ప్రెస్ వారికిని నావందనములు. ఇందలి లోటుపాటులను పాఠక మహాశయులు దయతో దెలియజేతురేని దిద్దుకొన ప్రయత్నించెదను. రైతు న్యాయదీపిక, ఆంధ్ర పత్రికలలో ప్రచురింపబడిన యెడల నవి నాకు సులభముగా జేరగలవని విన్నవించుచున్నాను.

ఇట్లు
సుజనవిధేయుడు,
సూర్యదేవర రాఘవయ్యచౌదరి



శ్రీ సూర్యదేవర రాఘవయ్యచౌదరిగారు.

# సూర్యదేవర రాఘవయ్య చౌదరిగారి
# సంగ్రహ జీవిత చరిత్ర

రచయిత: శ్రీ కొత్త నాగేశ్వరరావు చౌదరి.

శ్రీ సూర్యదేవర రాఘవయ్యగారు క్రీ. శ. 1876 లో జన్మించిరి. వీరి తండ్రి నాగయ్య, తల్లి రుక్మిణమ్మ. వీరి స్వగ్రామము కొల్లూరు. వీరిద్దరు అన్నదమ్ములు. శ్రీ రాఘవయ్యగారు అందు పెద్దవారు. తురుమెళ్ళ గ్రామవాసియగు యలమంచిలి భగవాన్లుగారు వీరి మేనమామ. అచటనే నాల్గవతరగతి వరకు అనగా ప్రబంధకావ్య పఠనము వరకు విద్య నభ్యసించిరి.

ఇంటిపేరు సూర్యదేవరవారగుట వలనను, చిన్నప్పటి నుండియు తాము సూర్యవంశీయులమనియు, ప్రత్యేకస్థాన గౌరవమున్నదనియు తమ వ్యక్తిత్వనిరూపణకు చిన్నప్పటి నుండియు సాంఘిక సేవలో నిమగ్నులై యుండెడివారు. మేనమామ భగవాన్లుగారి సలహాననుసరించి సంగంజాగర్లమూడి గ్రామకాపురస్తులు శ్రీ కోనేరు సూరయ్యగారి కుమార్తె చి॥ సౌ॥ కాంతమ్మగారితో వివాహము జరిగినది. కాని సంతానము కలుగలేదు. తమ్ముని కుమారుడు నాగేశ్వరరావును దత్తత చేసికొని బి. ఏ వరకు చదివించిరి. శ్రీ కేసరనేని అంకినీడుగారి కుమార్తె చి॥ సౌ॥ పుష్పావతిని

శ్రీ నాగేశ్వర రావునకిచ్చి వివాహముగావించిరి. పెండ్లిచేసిన కొలదికాలముననే శ్రీ రాఘవయ్యగారు మార్చి 1936 లో దివంగతులైరి.

## జీవితవిశేషములు — రచనలు.

రచనలు:—

(1) విప్రచరిత్ర.

(2) ఆర్యకవి కుతంత్రము.

(3) బ్రాహ్మణేతరోద్యమ చరిత్ర.

(4) కమ్మవారి చరిత్ర.

బ్రాహ్మణేతరోద్యమము:

రాజకీయములలో బ్రాహ్మణులకు తప్ప, యితరకులస్థులకు స్థానములేకపోవుటవలన రాజ్యాధికారము చేపట్టుటకు ప్రత్యేకోద్యమము పానగల్లు మహారాజాధిపత్యమున ఉమ్మడి మద్రాసు రాజధానిగ నున్నప్పుడు జస్టిస్ పార్టీతో నడుపబడినది.

దానికి అండగా, సాంఘికవ్యవస్థలో అగ్రకులముగ నున్న బ్రాహ్మణులకుతప్ప యితరకులజులకు స్థానములేక పోవుటచే G. S. P. సరస్వతి (నెల్లూరు) స్వాములవారి బోధ వలననుసరించి, స్వసంఘ పౌరోహిత్యము, దాని చిహ్నముగ యజ్ఞోపవీతము ధరించుట, గాయత్రీ మంత్రపఠనము చేయుట

మొదలగునవి హిందూమతశాస్త్రము ననుసరించి ఒక బ్రహ్మాండమైన ఉద్యమమును లేవదీసి ఆంధ్రదేశములో వాడవాడలా, వేదములు చదువుటకు అన్ని వర్ణములకు హక్కు కలదని ఉపన్యాసములిచ్చుచు, బ్రాహ్మణసహాయ నిరాకరణోద్యమము సల్పుచు స్వసంఘ పౌరోహిత్యము, ప్రత్యేకముగ నెల్లూరు, గుంటూరు, కృష్ణా, గోదావరి మండలములలో స్వసంఘములో నెలకొల్పిరి. కాని వ్యక్తిగతముగ ఏ యొక బ్రాహ్మణుని ద్వేషించువాడు కాదు. దీనికి తార్కాణము రెండవసారి ఆయన గ్రామ ప్రెసిడెంటు పదవికి కేశరనేని అంకినీడుగారితో పోటీచేసినప్పుడు వైదిక బ్రాహ్మణులె వారిని బలపఱచిరి.

కొల్లూరు గ్రామమునకు 16—12—1920 నుండి 29—10—1922 వఱకు తిరిగి 16—12—29 నుండి 16—8—1932 వఱకు గ్రామ చెయిర్మనుగ ఐదుసంవత్సరముల కాలము పనిచేసిరి. వీరి కాలములో మంచినీటిచెర్వు మరమ్మత్తు చేయించుటయేగాక, పశువులు దిగకుండ కట్టుబాటు చేయించి, స్నానములుచేయుట, గుడ్డలుతుకుట నిషేధించిరి. కాల్వలలో నేర్పాటుగావించిరి.

మురుగుకాల్వలు త్రవ్వించుట, కలరా మశూచి వగైరా వ్యాధులు వచ్చినప్పుడు తాముగా నాయకత్వము వహించి. చందాలు ప్రోగుచేసి వ్యాధి నివారణకు అపార

సౌకర్యములు ప్రత్యేక పల్లెలకు కల్పించుటవల్ల కాబోలు యిప్పటికిని చెయిర్మన్ రాఘవయ్యగారనెడి పేరుతో వ్యవహరింపబడుచున్నది.

సహాయ నిరాకరణోద్యమము రోజులలో బడులు మూయించు రోజులలో విద్యాభ్యాసము కుంటుపడునని తలంపుతో విద్యార్థులను ప్రోగుచేసి, ఉపాధ్యాయుల కండగా నిల్చి పాఠశాలలు నడిపించినారు. సంపన్న కుటుంబీకులు గాక పోయినను బీదవిద్యార్థులకు తమ యింటియొద్ద ఉచితవసతి కల్పించి, తాము దగ్గఱ కూర్చొని, నిర్ణీత కాలము ప్రకారం విద్యార్థులు చదువుకొనునట్లు క్రమశిక్షలో నుంచెడివారు. వారి భయభక్తులవలన యస్. యస్. యల్. సి పరీక్షలో చాలమంది విద్యార్థులు కృతార్థులగుచుండెడివారని ఇప్పటికిని చెప్పుచుందురు.

స్వసంఘ పౌరోహిత్యస్థాపనవలనను, సాంఘికసేవ వలనను ఆంధ్రరాష్ట్రములో వారిప్పటికిని చిరస్మరణీయులై యున్నారు.

శ్రీరస్తు

# ఆంధ్రక్షత్రియులగు కమ్మవారి చరిత్రము

---

హిందూదేశ మనాదికాలము నుండియు భూగోళమున కెల్ల శిరోభూషణముగ పరిగణింపబడుచుండెను. ప్రపంచమందంతటను నాగరికతా బీజముల నాటినది యీదేశమేయనుట కనేక చారిత్రక ప్రమాణములు లభించియున్నవి. ఇందలి దేశవిభాగముల కెల్లను నాంధ్రదేశము, భాషామాధుర్యము నందేమి వైదుష్య విశేషము నందేమి, కళాకౌశలము నందేమి, యుద్ధ పరాక్రమము నందేమి, నైష్ఠిక శోభాగౌరవము నందేమి, నాయకమణిగ వెలుగొందుచున్నది. ఈదేశ మాదికాలము నుండియు, నుద్దండ కోదండపాండిత్య ధురీణులు, నవవిక్రమ ప్రథితులు, వేలాదయసింహ, అనియాంకభీమ, ప్రతాపలంకేశ్వర, కలిగళమోళ దక్క, బెట్టిగవక్క, గండరగండ, గండభేరుండ, జగమెచ్చుగండ, పన్న

మార్తాండ, శ్రీమన్మహామండలేశ్వరేత్యాది మహా మహనీయ బిరుదాంకితులునగు, కమ్మోపనామక క్షత్రియ ప్రవరులచే బరిపాలింపబడుచుండెను. అతి ప్రభావశాలురగు నీకమ్మప్రభువుల పరిపాలనము క్రింద నాదేశమతి విస్తృతమై తన కీర్తికాంతు లెల్లకడల వ్యాపింప దేదీప్యమానమై విరాజిల్లుచుండెను. ఇప్పుడు సేద్యవృత్తిని గలిగి, యాంధ్రదేశమంతటను వ్యాపించి యున్న కమ్మవారీ ప్రభుశిఖామణుల సంతతివారే.

ఈప్రచ్ఛన్న క్షత్రియుల వ్యుత్పత్తి వృత్తాంతము గాని, యానంతరిక చారిత్రముగాని, సమగ్రముగ నెక్కడను లభింపలేదు. అక్కడక్కడ గొన్ని ప్రమాణ ప్రాయములగు నైతిహ్యములును, తామ్ర శిలాశాసనములును మాత్రము గనుంగొనబడెను. వీనినిబట్టి పలువురు పలువిధములగు చరిత్రములను రచియించిరి. కాని "కాళిదాసు కవిత్వముకొంత నాపైత్యముకొంత" యను నార్యోక్తికి దార్కాణముగ, వారందు తమ తమ యసూయలను, భ్రమలను జేర్చి, చాలవరకసంబద్ధములును, పౌర్వాపర్యవిపర్యయోప శోభితములునగు చరిత్రాంశముల నేర్పరిచిరి. వీనివలన సత్యము తెలియక పోవుట యటుండ, చాతుర్వర్ణ్య విభాగములలో నీకమ్మ

వారెందు చేర్పడగియుండిరో కూడ నిర్ణయింపవీలులేకున్నది. ఇట్టి నిర్ణయమునకు సహకారులగు ప్రమాణముల నుద్ధరించుటయు, వానిపరిశీలనానంతరము నిష్పాక్షికమగు దీర్మానము నొసంగుటయు సత్యాన్వేషకములగ చాలకాలమునుండియు నెంచబడుచున్నవి. ఈగ్రంథమున నిక్కార్యమును నెరవేర్చుట కొంతప్రయత్నముగావింపబడును.

కమ్మవారాంధ్ర దేశాదిమ వాసులలో చేరియున్నారు. ఇందుకొక దృష్టాంతము చాలును. వీరు పెక్కుతరములుగ పరదేశమందు నివసించుచుండియు, మాతృభూమియగు నాంధ్రదేశమును గాని, మాతృ భాషయగు నాంధ్రమును గాని మరచిపోవకున్నారు. ఇంతియగాదు. వీరలు జాలమంది, హిందీ భాషి దేశములయందును, మధ్యప్రాంతాది తత్తరదేశములయందును పారంపర్యముగ నివాసమేర్పరుచుకొనియున్నారు. కాని వీరు మాతృభాషను విడనాడకున్నారు. దానినిబట్టి వీరాంధ్ర దేశాదిమ వాసులనుట స్పష్టము. మరియు నీచరిత్రకు దగిన ప్రమాణములాంధ్రేతర దేశములలో గాక, ఆంధ్ర దేశమందు మాత్రమే గన్పడుటయు, ఆంధ్రదేశ చరిత్రమున

కాపు, వెలమ రెడ్డి కమ్మ శాఖలవారు మహమ్మదీయ పరిపాలనము వరకు నాంధ్రదేశమును పరిపాలించుచుండిన ప్రభువులుగ జేర్కొనబడుటయు జూడ నీకమ్మవారాంధ్ర దేశాదిమ వాసులు మాత్రమేగాక ప్రభు సంతతికి జెందినవారు గూడనని ధృవమగుచున్నది. ఇట్టుల రాజ్యపరిపాలనా ధురంధరులై మండలేశ్వరులనియు, మహామండలేశ్వరులనియు, రాజులనియు మహారాజులనియు, చక్రవర్తులనియు బిరుదములు వహించిన కమ్మవారు వైదికమతాను సారమే వర్ణమున జేర్పబడ దగియుందురో తెలియకుండుట మిక్కిలి శోచనీయము. దీనికిగల కారణము నొక్కింత యూహనీయము. పూర్వకాల మీయాంధ్రదేశమున చాతుర్వర్ణ్యవ్యవస్థలు లేని బౌద్ధ, జైన మతములు ఖండ ప్రచారమును గాంచియుండెను. వర్ణ విభాగములుగల వైదికమతమప్పుడక్కడ వెదకినను కాన్పించకుండెను. కమ్మవారును బౌద్ధ జైనాది వేదవిరుద్ధ మతానుగాములుగనుండి, వర్ణభేదముల నెరుంగకుండిరి. కావుననే వారి పూర్వచరిత ప్రమాణములనుబట్టి వారివర్ణమును నిర్ణయించుట యసాధ్యముగనున్నది. అయినను వీరు ప్రప్రథమమునుండియు నవక్ర పరాక్రమోపేతులై రాజ్యముల బరిపాలించుచు

నాయుధోపజీవులుగనుండి నటుల బూర్వ చరిత్రముల
యందు వర్ణింపబడియున్న కతమున వైదిక మతాను
సారము, వీరిని క్షత్రియజాతిగ నెంచనగును. ఈకమ్మ
వారు బౌద్ధ జైనమతముల విడచి వైదికమతమెప్పుడు
స్వీకరించిరో పరిశీలింతము. వైదికమతము నీదేశమున
ప్రచారము గావించినది, శ్రీశంకరాచార్యులు. ఆయన
మలయాళములోని (కాలడి) యను గ్రామంబున 8 వ
శతాబ్దాంతమున జన్మించిరని చరిత్రలవలన తెలియు
చున్నది. గావున నాతని వైదికమతమును 9వ శతా
బ్దమున ప్రచారమున కారంభమై, 10-11 వ శతాబ్దము
లలో వృద్ధియై 12 వ శతాబ్దమున సంపూర్ణ జయము
గాంచి బౌద్ధజైనమతముల మట్టుమాపియుండవచ్చునని
తోచుచున్నది. దీనింబట్టి, యీకమ్మవారు 11-12 వ
శతాబ్దములలో వైదికమతమును స్వీకరించిరనియూహిం
పవచ్చును. ఇంతకాలమువరకు వీరు వైదిక మత
బాహ్యులుగ నుండుటంజేసియే, ప్రాచీన చరిత్రముల
యందెక్కడను వీరివర్ణ నిర్ణయము గావింపబడియుండ
లేదు. ఇప్పుడట్టి నిర్ణయమును చేయబూనుకొనువారి
కందు బలీయములగు నాధారములైనను లభింపకున్నవి.
ఇట్టిశోచనీయమగు గతి యొక కమ్మవర్ణమునకు మాత్రమే

కాదు. ఈదేశపు టాదిమవాసుల కెల్లరకుగూడ సంప్రాప్తించియున్నది.

ఆంధ్రుల వర్ణవిభజనము వారి బ్రాహ్మణమత స్వీకరణ సమయమున సిద్ధించెననుట యసందిగ్ధము. వారికి వృత్తులనుబట్టి వర్ణనామము లొసంగబడెను. రాజచిహ్నముల ధరించి, క్షత్రియ ధర్మ ప్రవర్తకులుగ నుండినవారు కాపు రెడ్డి, కమ్మ, వెలమ యను నామముల బొందిరి. వైశ్యధర్మానుష్ఠాతలు కోమటులైరి. ఈవిధమున నీదేశవాసులందరు చాతుర్వర్ణ్య విభాగములలో జేర్పవలను పడని నామములను పొందిరి. కావున నీ దేశవాసులకు వైదికమతాదిష్టములగు కర్మముల నాచరించుచు నధికారములేదను వాదములు జరుగుచున్నవి.

ఎవరెట్లు వాదించినను వైదికమతమునందు ఆదియందుగుణకర్మలచేతనే వర్ణవిభాగము గావింపబడెను. ఆ విధానము ననుసరించి కమ్మవా రేవర్ణమున జేర్పదగియుందురో పరిశీలింతము. ఆదియందు గుణకర్మములనుబట్టి కాక పుట్టుకను బట్టియే వర్ణవిభాగము లేర్పరుపబడెనని వాదించువారు కొందరిప్పటికిని గలరు. వారి వితండ వాదముల నవలీలగ బూర్వపక్షీకరింపజాలు

ప్రమాణ శ్లోకములుగొన్ని యీక్రింద నుదాహరింప బడియున్నవి. ఒకింత పఠికింపుడు.

నచర్మణో, నరక్తస్య, నమాంసస్య
నచాస్థినః॥ నజాతిరాత్మనో జా
తిర్వ్యవహారేణ కల్పితా॥
నిరాలంబోపనిషత్.

అనగా చర్మమునకు జాతిలేదు, రక్తమునకు జాతిలేదు. మాంసమునకు జాతిలేదు. ఎముకలకుజాతి లేదు. జాతి కేవలము వ్యవహారకల్పితము

శ్లో॥ తమశ్శూద్రే, రజఃక్షత్రే
బ్రాహ్మణే సత్వముత్తమమ్

తమోగుణము శూద్రునియందును, రజోగుణము క్షత్రియునియందును, శ్రేష్ఠమైన సత్వగుణము బ్రాహ్మణునియందు నుండును. అనగా తమోగుణప్రధానుడు శూద్రుడనియు, కించిత్తమోగుణముతో గూడిన రజోగుణ ప్రధానుడు వైశ్యుడనియు, రజోగుణప్రధానుడు క్షత్రియుడనియు, సత్వగుణప్రధానుడు బ్రాహ్మణుడనియు తాత్పర్యము.

శ్లో॥ చాతుర్వర్ణ్యం, మయాసృష్టం
గుణకర్మ విభాగశః.
భగవద్గీత.

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య,శూద్రయను నాలుగు వర్ణములు నాచేత గుణకర్మలననుసరించి యేర్పరుపబడినవని, శ్రీకృష్ణుడు అర్జునునకు బోధించెను. మఱియు.

శ్లో॥ నాభాగారిష్ట పుత్రౌద్వౌ
వైశ్యౌః బ్రాహ్మణతాంగతౌః
హరివంశము.

నాభాగుడు అరిషుడు అను వైశ్యపుత్రులిరువురు బ్రాహ్మణత్వమును బొందిరి. అట్లువైశ్యులు బ్రాహ్మణత్వమునుపొందుట గుణకర్మానుసార కృతమగు వర్ణవిభాగము మూలముననే సాధ్యమయ్యెను గాని వేరుగాదు. అదియునుంగాక ఋషభ మహారాజునకతని యేక సతియందు నూర్గురుపుత్రులు జన్మించిరి. వీరిలోగొందరు క్షత్రియులును, కొందరు బ్రాహ్మణులునైరి. వర్ణభేదము కర్మముల భేదమునుబట్టి సిద్ధించునది గాకుండిన పక్షమున నేకగర్భజనితులగు వీరికి భిన్నవర్ణము లెట్లు లభించును? ఇవియేగాదు.ఇట్టి ప్రమాణవచనములు శ్రుతిస్మృతిపురాణేతి హాసములయందు వేనవేలుగ లభింపగలవు. వీని ననుసరించి కమ్మవారే వర్ణమున జేర్పబడదగియుందురో విచారింతము.

## క్షత్రియ లక్షణములు

క్షతాత్త్రాయత ఇతిక్షత్రః తస్యాపత్యం

క్షత్రియః; క్షతమనగా నాశము దానినుండి రక్షించువాడు క్షత్రుడు, అనగా రాజు. వాని సంతతి క్షత్రియుడు.

అదియునుంగాక.

క్షత్రహీంద్రః క్షత్రరాజన్యః.

శతపథ 5 కాం, అ బ్రాహ్మణము.

ధనసమృద్ధిగలిగి, బాహుబలముగలవాడై వీర్యవంతుడై శత్రువినాశనమునుజేసి ప్రజలను సంరక్షింప దక్షుడగువాడే క్షత్రియుడనిపించుకొనును.

శ్లో॥ శౌర్యం, వీర్యంధృతి స్తేజస్త్యాగ
ఆత్మజయఃక్షమా బ్రాహ్మణ్యతా,
ప్రసాదశ్చ రక్షాచ క్షత్ర లక్షణం,
భాగవతము స్కం 2

శౌర్యము, వీరత్వము, ధృతి, ప్రతాపము త్యాగము, ఆత్మజయము, క్షమ బ్రాహ్మణ్యత ప్రసాదము రక్షణము క్షత్రియ లక్షణములు.

బాహూవై మిత్రా వరుణౌ పురుషో
గర్తః, వీర్యంహి ఎతద్రాజన్యస్య,

యద్బాహువీర్యంవా ఏతదపారసః.
శతపద కాం 5 అ 4 బ్రా 4

ప్రతివారిని సౌఖ్యపెట్టగలుగుటయు, సద్గుణసంపత్తి గలుగుటయు, ననునీరెండును క్షత్రియునకు, బాహు యుగము,బలమును, ధైర్యమునను నవియే కర్మయుగము. పై శ్లోకములయందు వర్ణింపబడిన రజస్స్వరూపములగు శౌర్య ధైర్య గాంభీర్యాది వీరగుణంబులను శరణాగత రక్షణాది శూరధర్మంబును గలిగి యుండుటచేతను సేవకత్వాది శూద్రవృత్తులకు దూరులుగనుండుట చేతను కమ్మవారు క్షత్రియులనుటకావంతయుసందేహము లేదు. కమ్మవారు క్షత్రియాన్వయమునకు నియమింపబడిన యుపనయనాది వేదోక్తసంస్కారముల నాచరించుచుండుట లేదు వారిప్రస్తుతస్థితినిబట్టి వారు క్షత్రియనామధారణమునకర్హులుగాగాన్పించుటలేదు. మొదటినుండియు వారు ప్రాయికముగా శూద్రులైనై యుండనోపుదురు. ఈవిధముగా గొందరాక్షేపించుచున్నారు. ఐతిహాసిక సందర్భముల నెరుగని వారికీవాదమాక్షేప కారణముగనుండు నేమో కాని విమర్శనదృష్టితో బురాణములను చరిత్రములను జదివినవారు మాత్రము దీని నజ్ఞానజనితభ్రమముగా బరిగణింపక మానరు. ఆదియందు శూద్రులకు

కూడ వేదాధికారముండెను. వారుపనయనాది సంస్కారముల గావించుకొని సత్కర్మానుష్ఠానమునకు గడంగుచుండిరి. ఈ విశేషాంశమీ వైతండికు లెరింగి యుందు రేని యిట్టి దుర్వాదములకు సాహసింపకుందురు. శూద్రులనెల్ల వేదమత బాహ్యులుగను వేదాధికార రహితులుగను పరిగణింపకుందురు.

శూద్రులకు నుపనయనాది సంస్కారములు లేకుండెనను కొందము. వారికి ద్విజోచిత బాహ్యచిహ్నములగు జన్నిదములు వగయిరాలు లేకుండెననుకొందము. అయితైన బూర్వగ్రంథములలో శూద్రవేషములను ధరించినట్లుగ జెప్పబడిన ద్విజులు తమ జన్నిదములను తీసివేసినట్లుగ చెప్పబడక పోవుటకేమి కారణము?

క్షత్రియులగు భీమ, నకుల, సహదేవులుపనయనాది వేద సంస్కారములు గావించుకొన్న పిమ్మట విరాటునికడ సేవకులై యుండుటకు శూద్రవేషములు ధరించిరిగదా. ఆ శూద్రవేషములు వేసినపుడు వారు తమ జన్నిదముల త్యజించిరా? త్యజించినటులైన సేవా సమయాంతమున మరల క్షత్రియులుగా బయల్పడినపుడు ప్రాయశ్చిత్తము చేసుకొనియుండిరా? ఇందునకు

ప్రమాణ మేమొకను కాన్పింపకున్నది. వారి శూద్రవేషధారణమునుసవిస్తరముగా వర్ణించినవారు యజ్ఞోపవీతత్యాగమువంటి ముఖ్యాంశమునుగూర్చి యొక్కమాటయైన జెప్పకుందురా! అట్టిపని జరిగియేయుండినచో దప్పక చెప్పియుందువారే. ఈవిషయములను బట్టిచూడ నాకాలమున శూద్రులకుపనయనానుష్ఠానము సాధారణముగనుండెననియు నీపైనుదాహరింపబడిన శూద్రవేషధారులుయజ్ఞోపవీతసతులుగనే యుండిరనియు స్పష్టమగుచున్నది. యజ్ఞోపవీతత్యాగముపేర్కొనబడక పోవుటకిట్టి సాంఘిక పరిస్థితియే కారణమైయుండ నోపును. ధర్మదేవతా మహిమచే ఆజన్నిదములు అదృశ్యమయ్యెను గాని వారిచే తీసివేయబడ లేదని కొందరు సమర్థింపనుంకింప వచ్చును. భీముని వంటలవాని వేషమును నకులసహదేవుల యశ్వశిక్షక గోపాలవేషములను సమగ్రముగ వర్ణించినవారు యజ్ఞోపవీత తిరోధానమువంటియసాధారణకార్యమునేల వర్ణించియుండరను విషయమును వీరెట్లు సమర్థింతురో చూడవలసియున్నది. అదియునుగాక, నలుడు శూద్రవేషముతో ఋతుపర్ణునికడ వంటలవాడై యున్నపుడు అతడంతకు పూర్వము ధరించుచుండిన జన్నిదములేమాయెను! అతడు స్వయముగా

దీసివేసెనందురా, లేక కర్కోటకుని మాహాత్మ్యముచే నవి కనుపడక యుండెనందురా ! ఈ రెండద్భుతవిషయములలో నేది జరిగియుండిన నది తప్పక నిరూపింప బడి యుండెడునది. అట్టిదెక్కడను గాన్పింపకున్నది. గావున నా కాలమున శూద్రులకుపనయనాధికారముండెనని యు, నాయధికార ప్రభావముచే శూద్రవేషధారణావసరమున నలునకు జన్నిదముల దీసివేయు నావశ్యకత కలుగ లేదనియు స్థిరమగుచున్నది.

మరియు కర్ణుడు శూద్రుడుగ వ్యవహరింపబడుచున్నాడుగదా? అతడు కౌరవులతో జేరి ధనుర్వేదమును దదుపయోజ్యములగు వైదిక ప్రక్రియలను ఎట్లభ్యసించెను! బహుశః, అతడు పుట్టుకచేత శూద్రుడే యయ్యు నుపనయనాది సంస్కారముల గావించుకొని వేదపఠనమున కర్హతను గడించియుండ నోపును.

ఈపై యంశములను దృష్టాంతములను పట్టిచూడ, మొట్టమొదటి నుండియు శూద్రులుపనయనాది వేద వ్రతములగావించుచుండినట్లును యజ్ఞోపవీతాది పవిత్ర చిహ్నముల ధరించుచుండినట్లును, స్పష్టమగుచున్నది. ఇవి బ్రాహ్మణ రచితములగు పురాణములనుండి సంగ్రహింపబడిన వగుటచే మిక్కిలి బలీయమగు ప్రామా

న్యాయమును గలిగియున్నవి. వీనివలన సంతృప్తిఁ బొందని వారుందు రేని వారికి క్రింది స్మృతి ప్రమాణములు నిరుత్తరులుగఁ జేయఁజాలవు. కులము తెలియని జాబాలికి గౌతము డుపనయన సంస్కారముల జేసినటుల ఛాందోగ్యోపనిషత్తునం దుదాహరింపబడియున్నది. ఇంతియగాక

అత్రచశూద్రా వాజసనేయనః.
ఇతివశిష్ట వాక్యాత్
సంస్కారమయూఖము.
శూద్రోవా చరితవ్రతః.
వృద్ధగౌతమస్మృతి

ఇత్యాది ప్రమాణములు శూద్రుల కుపనయనమునువిధించుచున్నవి. సమకాలీ నదృష్టాంతరముల గూడ నొక్కింత పరీక్షింతము. ప్రస్తుతము కాళింగులు ఒడ్డెలు సాలీలు, కమ్మవారి నాశ్రయించి జీవించుచుండు భట్రాజులున్నారు వారుపనయనాదుల గావించుకొను చున్నారు. వీరందరు శూద్రులలో జేరనవా రేకదా. శూద్రుల కెల్లరకొకప్పుడుపనయనాధి కారముండెనని నిరూపించుటకీ దృష్టాంతమొక్కటియే చాలును. గానివిపక్షులు దీని నంగీకరింపనియ్య కొనకున్నారు. కాళిం

గులకు నొడ్డెలకు, సాలీలకు జందెము ధరించు నధికార ము మాత్రముగలదుగని, వేదోక్తవిధి ననుసరించి యుపనయనము గావించుకొను నధికారములేదని యందు ముఖ్యముగా "ఆంధ్రక్షత్రియ వాదోప వాద ములు" అను నామముగల గ్రంధమూ తేపించుచున్నది. "కోమట్లు" అనిపిలువబడు వారికి వేదాధికార ములేదనియు వారికర్మలన్నియు పురాణోక్తవిధి ప్రకార ము జరుపబడుచుండునవియు నెల్ల రెరుగుదురు గదా! పై గ్రంథపుటాశయముల ననుసరించి వీరు శూద్రులలో చేర్పబడవలసినవారేనా ! మరియు క్షత్రియులలో వేదో క్తవిధి కొందరికి పురాణోక్తవిధి మరికొందరికిని గలదు. వీరిలో నెవరు ద్విజులో మెవరు శూద్రులో యీగ్రంథ మునకే యెరుక. మరియు నీగ్రంథము పురా ణోక్త వేదోక్త విధులకు భేదమును పాటించుచున్నది. అట్టి భేద మెవ్వరికిని గోచరముగాకున్నది. అది యెచ్చటను నిర్వచింపబడియుండ లేదు. వాని యందున మంత్రభేదము, ప్రయోగభేదము, మాత్ర మొక్కింత కాన్పించుచున్నది. క్రియా పరంపరలయందు మాత్ర మెట్టి వ్యత్యాసమును గాన రాకున్నది. అదియునుం గాక పురాణోక్తవిధి శూద్రులకనియు వేదోక్తవిధి

ద్విజులకనియు నెచ్చటను చెప్పబడియుండలేదు. కాని శూద్రులకు సయితము వేదాధికారము గలదని పెక్కుచోట్ల వక్కాణింపబడియున్నది. వానిలో ప్రమాణప్రాయములగు నివి సంగ్రహించి యీక్రింది బొందుపరుపబడియున్నవి. వానివలన శూద్ర వేదాధికారము స్పష్టముగాగలదు. శూద్రులకుపనయనాధికారముండెనని పైన నిర్ధరింపబడియున్నది గదా. ఉపనయనాధికారమును నిరూపించిన పిమ్మట వేదాధికారమును నిరూపింపజూచుట కేవల చర్విత చర్వణమువలె నపహాస్యపాత్రము గాగలదు. కాని పైన పేర్కొనబడిన యీ రెంటికి నపరిచ్ఛేద్యమగు సంబంధమున్నట్లంగీకరింపక పోవుటచే, దానిని ప్రత్యేకతః రుజువు పరుపవలసి వచ్చినది. ఈక్రింద నుదాహరింపబడియున్న ప్రమాణవచనములును నిదర్శనములును ముఖ్యమైనవిమాత్రమే. గ్రంథవిస్తర భీతిచే వాని యామూలాగ్ర ప్రదర్శనమిక్కడ బూనుకొనబడలేదు. ఆంధ్రక్షత్రియగ్రంథకర్తయు, చదువరులును, వానిని బాగుగ బరిశీలించి వాని తత్వమును గ్రహించి తమ కెవ్వియేని వికటాభిప్రాయములున్న యెడల వానిని సవరించుకొందురు గాక.

ఋగ్వేదము యొక్క 10 వ మండలములోని 8 వ యనువాకమందలి 80 వ శకము మొదలుకొని 84 వ సూక్తము వరకు గల 4 సూక్తములను ప్రచారముగావించి యనేక ఋషులచే చదివించినది కవషమైలూషుడు. ఇతడు శూద్రుడు. ఇందునకు నిదర్శనము ఐతరేయ బ్రాహ్మణము యొక్క రెండవ పంచిక లోని 8 వ యధ్యాయమునగలదు. కౌశీతకి బ్రాహ్మణమునందును, ఋగ్వేదానుక్రమణికయందును గూడ పూర్వోక్త సూక్తముల ప్రచారముగావించినది కవషమైలూషుడే యని వ్రాయబడియున్నది. మఱియు ఋగ్వేదము యొక్క ప్రథమమండలములోని 17 వ యనువాకమందలి 116 వ సూక్తము మొదలు కొని 126 సూక్తమువరకు గల సూక్తములను ప్రచారము చేసినది కక్షీవానుడు. ఇతడు వంగదేశరాజు యొక్క దాసీ కుమారుడని ఋగ్వేదానుక్రమణికయందు మాత్రమే గాక, యీసూక్తములపై వ్రాయబడిన సాయన భాష్యమందును మహాభారతమందును గూడ వివరింపబడియున్నది. ఈవిధమున శూద్రులగు కవషమైలూష కక్షీవానులు వేదమంత్రముల ప్రచారము గావించినటుల వేదాది ప్రమాణ గ్రంథములు వక్కా

ణించుచుండగా శూద్రులకు వేదాధికారములేదనుట శుద్ధ మౌఢ్యముగదా! మఱియు భాగవత సప్తమస్కంధములోని స్థేయములేని యనుపద్యము యొక్క 2 వ పాదమందు మంత్రముచెప్పక పంచయజ్ఞముల్ శూద్రులుచేయవచ్చునని సూచింపబడియున్నది. పంచయజ్ఞములెవ్వియనగా :—

> పాఠోహోమశ్చాతిథీనాం సపర్యాతర్పణంబలిః
> ఏతేపంచమహాయజ్ఞా బ్రహ్మయజ్ఞాది నామకాః
>
> అమరము.

అనగా 1 వేదపాఠము 2 వైశ్వదేవాది హోమము 3 అతిథిపూజ 4 పితృతర్పణము 5 భూతబలి అను నైదును పంచయజ్ఞములనబడును. దీనినిబట్టి వేదపాఠము పంచయజ్ఞములలో నొకటియనియు, మహామంత్రములు తప్ప దక్కగవేదమునంతయు జదువుటకు శూద్రున కర్హతగలదనియు, వ్యక్తమగుచున్నది. మహామంత్రాతిరిక్త వేదపఠనార్హత శూద్రులకుండుటమూలముననే శూద్రుడని వ్యవహరింపబడుచుండు కర్ణుడు ధనుర్వేదమును సాంగముగా చదువగలిగెను. ఈవిషయముల నెల్ల సత్యైకాన్వేషక దృష్టితో చూడ శూద్రులకు వేదాధికారముగలదని ధృవంబగుచున్నది

వ॥ ఆరాక్షస కుమారులు తండ్రివలన సకలవేద వేదాంగ ధనుర్వేదపారగులై,

భార. అరణ్య. ఆ 6

వైదికమార్గన్ వైరులగు, రాక్షసులే వేదాంగములు పఠనజేసిరని యీభారతవచనము దెల్పుచుండ వైదికమార్గానువర్తులగు శూద్రులకు వేదాధికారము లేదనుట పొసగనేరదు.

యథేమాంవాచం కల్యాణీ, మావదాని
జేభ్యః బ్రహ్మరాజన్యా భ్యాగ్ం శూ
ద్రాయచార్యాయ స్వాయచారణాయ.

యజు. అ. 26

"బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతి శూద్ర, అంత్యజాతి సమస్తమానవమాత్రుల నిమిత్తము నేను వేదమును ప్రకాశముజేసి యున్నాడను. మీరు నట్లే జేయు"డని వేదమును సృజించిన మహనీయుడే చెప్పియుండ శూద్రులకు వేదాధికారము లేదనుట పొసగనేర్చునా! ఇట్టుల శూద్రులకు సహితము వేదోక్తోపనయనాదులు గలవని సిద్ధాంతీకరింపబడు చుండ బెక్కేండ్లు భూపతిపాలకులై తేజరిల్లియుండిన కమ్మవారి కవి లేకుండెననుట సమంజసమగునా? అవి

వారి ప్రస్తుతాచరణమున గాన్పించుచుండుట లేదను మాట వాస్తవమే. అంతమాత్రమున వారికి వాని నాచరించు హక్కులేదని వాదించుట సాహసము. శూద్రజాతులుగ బరిగణింపబడుచుండు వడ్డెలు, కాలింగులు మున్నగువారుపనయన సంస్కారములు గావించుకొనుచు నుచ్చజాతిగ దమ్ము బరిగణించు కొనుచుండ నీకమ్మవారు వాని నేల విడనాడిరని కొందరు శంకింప నోపుదురు. ఈ క్రింది సమాధాన మట్టి శంకలనెల్ల బరిహరింపగలదు.

## కమ్మవారు-ఉపనయనములు.

ఈకమ్మవారు ప్రథమములో బౌద్ధ జైనమతావలంబకులయియుండిరని యిందుకు బూర్వము సూచింపబడియున్నదిగదా! ఇటీవల వైదికమతము ప్రచారమునకు వచ్చినప్పుడు, వారు తమ పురాణమతమును వదలిపెట్టి క్రొత్తదానిని శీఘ్రముగ స్వీకరింపరైరి. చాలమంది స్వమత విశ్వాసమును గోల్పోనక పట్టుదలతో మెలంగుచుండిరి. కొందరు మాత్రము వెంటనే నూతన మతస్వీకృతిని గావించిరి. వారెల్లరు ద్విజులుగ నెంచబడసాగిరి. అప్పటికింకను వర్ణవిభాగము గుణకర్మముల ననుసరించియే కావింపబడుచుండెను. ఆ

విధానము ననుసరించి ప్రస్తుతము కమ్మవారని పిలువబడు చుండు శాఖలో చేరిన కాకతీయులు మున్నగువారికి క్షత్రియుత ప్రసాదింపబడెను. తదనంతరము కొంతకాలమునకు పుట్టుకచే వర్ణవిభాగమాచరణకు వచ్చెను. అప్పటివరకు ఉపనయనాదుల గావించుకొని యుండని వారు శూద్రులుగ నెంచబడసాగిరి. స్వతస్సిద్ధముగ వారికి మారియుండిన యుపనయన వేదాధికారమంతటి నుండియు దొలగింపబడెను. ఇట్టనుటకు సుష్టువగు నాధారముకూడ గలదు. శూద్రులకు వేదాధికారము గలదని యింతకు బూర్వమే నిరూపింపబడియున్నది గదా. అది వారినుండి మధ్యకాలమున దొలగింపబడి యుండక పోయిన యెడల, నీకాలమున బ్రజలలో శూద్ర వేదాధికార రాహిత్యమును గూర్చి వ్యాపించి యున్న దుష్ప్రతీతులు పుట్టియుండనేరవు. వారును తద్విహిత కర్మాచరణమునకు దూరులై, శూద్ర ధర్మములయందు మెలంగుచు, శూద్రుడా! యననోహో యని పలుకుటకు సంసిద్ధులుగ నుండకుందురు. మరియు శూద్రులకు వేదాధికారమున్నటుల బూర్వ ప్రమాణముల వలన సిద్ధమగుచుండియు వర్తమానకాలమున లేకుండుటయు, బూర్వకాలమున గుణకర్మముల ననుస

రించి చేయబడుచుండిన వర్ణవిభాగమిప్పుడు పుట్టుకచే నిర్ణయింపబడుచుండుటయు జూడ, వైదికమతమునందీ మధ్యకాలమున గొన్నిమార్పులు చేయబడియుండెననియు, శూద్రుల విషయమై క్రొత్త నిబంధనలేర్పరుపబడెననియు స్పష్టముగాగనఁగు. జయార్థ ప్రకాశిక యొక్క మూడవభాగమునందలి 136-137 పేజీలలోని నిషేధక నిబంధనము లేర్పడిన ప్రకారమిట్లు వర్ణింపబడియున్నది. ఈకవి వర్జితములు నందునికన్న బూర్వమందుండిన శతానీకుని పరిపాలన కాలమునందేర్పడినట్లు వర్ణింపబడియున్నవి. అటు పిమ్మట శతానీకుని పుత్రుడగు అశ్వమేధదత్తు పరిపాలనకాలమప్పుడు స్వార్థపరులు కొందరు గ్రంథములలో ప్రక్షిప్తములజేర్చియుండిరి. ఈ యంశమును చిత్రాభ్యుదయాది గ్రంథకర్తయు మనోరంజని సంపాదకులునగు కాళ్ళకూరి నారాయణరావుగారు ఢిల్లీ సామ్రాజ్యమును తమ గ్రంథమున నీక్రిందివిధమున బ్రతిపాదించియున్నారు.

శతానీక మహారాజు-ఇతడు జనమేజయుని కుమారుడు. ఈతని తల్లి పేరు వపుష్ట. ఇతడు యాజ్ఞవల్క్యుడను నొక యుపాధ్యాయుని కడ విద్యాభ్యాసముచేసి తన పూర్వుల కీర్తికి తగురీతిగ వర్తించెను. భారతమునకు

చాల ప్రతులు వ్రాయించి పంచిపెట్టించెను. ఒకప్పుడీత డొంటరిగ నడవికి వేటాడబోయి వడ దగిలి యొకచెట్టు క్రింద పడిపోయెను. శబరాంగన యొకర్తుక యాచేరువ వరుగుచు నతనింజూచి జాలిపడి యుచితోపచారముచే నాతని సేదదీర్చెను. అతడంత నామె యోగ్యతకు సంతసించి యామెను తనపురమునకు దోడుకొనిపోయి పెండ్లియాడెను. ఈతడశ్వమేధమునుగూడ చేసెను. ఈతని యాధిపత్యము క్రింద నొక గొప్పపండితపరిషత్తు జరుపబడెను. అందు కలివర్జ్యములు నిర్ణయింపబడె నని చెప్పుదురు.-

అశ్వమేధదత్త మహారాజు- ఇతడు శతానీకుని కుమారుడు. ఈతని తల్లి పేరు వైదేహి. తనయశ్వ మేధ యాగానంతరము బుట్టినవాడగుటచే శతానీకు డితని కశ్వమేధదత్తని నామకరణము జేసెను. ఇతడు ప్రమత్తుడు, స్త్రీలోలుడు, పూర్వుల సుగుణంబులీతని యందు లేవు. ఈతని కాలమందే స్వార్థపరులగు బ్రాహ్మణులు కొందరు బయల్వెడలి పూర్వగ్రంథముల యందు స్వోత్కర్ష ప్రతిపాదకములగు ప్రక్షిప్తముల మిక్కుటముగ జేర్చిరనియు వారి తరువాత మరికొందరు

బయలు వెడలి పూర్వ గ్రంథముల రూపమునే మార్చి వైచిరనియు గొందరు చెప్పుదురు

ఢిల్లీ సామ్రాజ్యము 30 పత్రము

ఈయభిప్రాయముతో మేము గూడ నేకీభవించి వృద్ధపరాశరాది గ్రంథము లసంబద్ధ కల్పనములతో నిండియున్నవని నమ్ముచున్నాము. దీనినిబట్టి యన్య కాలమున వైదికమతమందు పెక్కుమార్పులు గావింపబడె ననుట వాస్తవమని నిరాఘాటముగా చెప్పనొప్పును మార్పులు సవరణములు జరిగిన పిమ్మటగాని యీకమ్మ వారు వైదికమత స్వీకారమునకు దొరకొనలేదు. క్రమ క్రమముగ బ్రాహ్మణమత మభివృద్ధిని, బౌద్ధ జైన మతములంతము పొందిన కొలంది వీరు నిరుత్సాహులై యభిమత మతత్యాగమును గావించి నవీన మతమును స్వీకరించిరి. క్రొత్తకట్టుబాట్లన్నియు నప్పటికే పూర్తిగావింపబడి వేరులు ప్రాకియుండెను. ఉపనయన సంస్కారమునందలక్ష్య భావమును వహించియుండిన వారలనెల్ల నివి ద్విజేతరులుగ ద్రోసివేసియుండెనని వక్కాణించి యుంటిమిగదా వారెల్ల రీసమయమునకు శూద్రులుగ స్థిరీకృతులై యపిలమ్మునకు వేదాధికా రానర్హతకు నిలయమైయుండిరి. ఈవిపర్యస్తసమయ

మున మతస్వీకారము గావించిన కమ్మవారును, శూద్రజాతులలో జేర్పబడి యుపనయనాది వైదికసంస్కారములకనర్హులుగ నెంచబడ సాగిరి. అది మొదలుగ వారు తమ యొకప్పటి గౌరవము నంతయు మరచిపోయి కుతంత్ర కోవిదులగు బ్రాహ్మణులు గీచిన హద్దులలో నిలువబడనువచ్చి చిట్టచివరకు ఘోరమగుసాంఘికనైచ్యమునకు పాల్పడిరి.

ఈ క్రొత్తచట్టము లమలులోనికి దేబడక పూర్వము వైదికమత మవలంభించిన వారు ద్విజులగుటయు పిమ్మట నవలంబించిన వారు శూద్రులగుటయు గల్గెనని యీ క్రింది దృష్టాంతరము నిరూపించుచున్నది. బ్రాహ్మణ సంఘ శ్రేయోభిలాషియు, విద్వాంసుడును, బ్రాహ్మణుడునగు, అక్కిరాజు ఉమాకాంతముగారు "ఈ దేశములో నాస్త్యల కరణుదొచ్చిన వారలగ నష్టములు గుందుము, తిరస్కారభావమును వహించి తొలగియుండినవారు నీచవర్ణములయందును చేర్పబడియుండిరి", అని తెలుగువాఙ్మయ పత్రికయందు వక్కాణించి యున్నారు. ఈ యభిప్రాయమును బాగుగ విమర్శించి చూచినయెడల, వైదికమతమున నిషేధక శాసనము లేర్పడక పూర్వము మతస్వీకారమును

గావించినవారు ద్విజులుగను, విస్మృట స్వీకరించినవా
రెల్లరును శూద్రులుగను, వేదాధికార బాహ్యులు
గను పరిగణింపబడిరని విశదముగాగలదు.

మరియు మనుస్మృతియందు

శ్లో॥ శనకైస్తు క్రియాలోపాదిమాః
క్షత్రియజాతయః ।
వృషలత్వం గతాలోకే
బ్రాహ్మణాదర్శనేనచ॥

భా॥ ఇమాః-వక్ష్యమాణాః - క్షత్రియజాతయః-
ఉపనయనాది క్రియాలోపేన - బ్రాహ్మణానాంచ -
యజనాధ్యాపన ప్రాయశ్చిత్తాది అర్థదర్శనా భావేన -
శనైఃశనైఃలోకే - శూద్రతాం ప్రాప్తాః॥

తా॥ యీ చెప్పబోయెడి క్షత్రియజాతులు ఉపనయనాది క్రియాలోపము చేతను యజనాధ్యాపన ప్రాయశ్చిత్తాదులు తెలుసుకొని యాచరింపక పోవడంచేతను మెల్లమెల్లగా లోకమున శూద్రత్వమును పొందిరి.

శ్లో॥ పౌండ్రకాశ్చోండ్రద్రవిడాః
కాంభోజావయనాఃశకాః

పారదాఃపహ్లవాశ్చీనాః
కిరాతాదరదాఃఖశాః॥
మ॥ అ ౧౦

టీ॥ పౌండ్రాది దేశోద్భవాః సన్తఃక్రియాలోపాదినా శూద్రత్వ మాపన్నాః॥ కల్లూక భట్టవ్యాఖ్యానము.

తా॥ పౌండ్రాది దేశములయందు పుట్టినవారలు క్రియాలోపము మొదలయినవాటిచే శూద్రత్వమును పొందిరి.

అని లిఖింపబడియున్నది

మరియు, చోళాములగు నాంధ్రజాతులకు గూడ నిట్టిగతియే సంభవించెనని హరివంశపురాణమున జెప్పఁబడి యున్నది. ఎట్లన,

శ్లో॥ శకాయవనాః కాంభోజాః
పారదాఃపహ్లవాః స్తథా
కోలిసర్పాఃసమాహిషాః
దర్వాశ్చోళాస్స కేరళాః
శ్లో॥ సర్వేతేక్షత్రియాస్తాతధేషాం
ధర్మోనిరాకృతః

వశిష్ఠవచనాద్రాజన్
సగరేణ మహాత్మనా॥ అనగా,

శకులు, యవనులు, కాంభోజులు, పారదులు, పహ్లవులు, కోలిసర్పులు, మాహిషులు, దర్వులు, చోళులు, కేరళులు మొదలగు వారందరు క్షత్రియులుగ నుండెడివారు. గాని వశిష్ఠనిర్దేశానుసారియగు సగర మహాచక్రవర్తిచే వర్ణాశ్రమ ధర్మబాహ్యులుగ నొనర్పబడిరి.

దీనినిబట్టి చూడ బ్రాహ్మణ సేవజేయక, బ్రాహ్మణ సంపర్కమును గలిగియుండక బహుకాలము దూరము తొలగియుండిన వారెల్లరు శూద్రులై తమ క్షత్రియత్వమును సర్వమును గోల్పోయిరని స్పష్టమగుచున్నది. ఒకప్పుడు సర్వాధికారముల ననుభవించుచుండిన వారి గతియే యిట్లుండ, వానిముఖమునే యెరుంగనివారిగతి చెప్పనేల? ఈ సందర్భమున మరియొక యంశముగూడ గమనింపదగి యున్నది. ప్రథమమున నీ దేశమునకే తెంచిన వైదిక మతప్రచారకు లల్పసంఖ్యాకులుగ నుండిరి. సాంఘికబలములేక తమ ప్రచారకార్యములు కొనసాగవని యెంచి, తమమతము నంగీకరించిన వారలనెల్లరద్విజవర్ణములో జేర్చుకొనుచుండిరి. గాని ద్విజ

సంఘము రాను రాను బహు జనాకరమగుచుండుట జూచి యోర్వలేక వారు కలివర్జ్యములాదిగాగల నిషేధక శాసనముల నిర్మించి, పిమ్మట వారినెల్లర శూద్రులుగ బరిగణింపసాగిరి.

ఇంతవరకు వివరింపబడిన యంశములన్నియు నైతిహాసికములు, శాస్త్రీయములు. వీనివలన కమ్మవారి యుపనయనాధికారమును, వేదాధ్యయనమును సునిర్ధారితములై యున్నవి. వారి క్షత్రియత్వముగూడ నసంచాల్యముగ స్థాపింపబడినది. కాని "ఇవన్నియు బూర్వకాలపు సంగతులు. శాస్త్రీయ ప్రమాణములను, పౌరాణిక గాథలను బట్టి తిమ్మని బమ్మగను. బమ్మని తిమ్మగను జేయశక్యమగుచుండును. ఆధునిక చరిత్రమున వీరి క్షత్రియత్వమున కెట్టి యాధారములును లేకపోవచ్చును," అని కొందరాక్షేపింప నోపుదురు. ఇట్టి పౌర్వపక్షిక బాధల బరిహరించుటకై కమ్మజాతి వ్యుత్పత్తి, వారి సంబంధబాంధవ్యములు మొదలగు నంశము లీక్రింద బ్రదర్శింపబడుచున్నవి.

వర్తమానకాలము నందలి వర్ణవిభాగము పుట్టుకను బట్టి యేర్పరుపబడి యున్నది. దానిననుసరించి కమ్మవారే వర్ణజులుగ నెంచబడదగి యుందురో పరిశీ

లింతము. ఈపరిశీలనకాధారము లాంధ్రుల చరిత్ర యందు పెక్కులు గానవై యున్నవి. ఈ గ్రంథము ప్రమాణము కాదని కొందరి యభిమతము. గానిదానిని మించిన ప్రమాణాంతరములు, సంపూర్ణముగా లేని కతమునను; దానిని విమర్శించినవారు సహితము దాని యందలి కమ్మకుల వృత్తాంతమును,కమ్మవారు 1 దుర్జయకులాభరణులు 2 బుద్ధవర్మ వంశములోనివారు కాకతీయరాజబంధువులు మున్నగు వంశములను ప్రతిరోధింపక విడిచియున్న కతమునను, దానిని ప్రమాణముగ నెంచి దాని నిర్ణయముల నామోదింప దగును. దీనికి దోడుగ మరికొన్ని చారిత్రిక గ్రంథములనుగూడ గైకొని యవియన్నియు కమ్మవారిపూర్వవృత్తాంతమునే యేరీతుల వర్ణించుచున్నవో పరిశీలింతము. ఆంధ్రుల చరిత్ర 2 వ భాగము, 233-234 పేజీలయందలి (శ్రీరుద్రదేవుని సమకాలికులు, కమ్మనాటిరెడ్లు, లేక కమ్మవారు)యను శీర్షికగల యుపోద్ఘాతమునందు,"కుబ్జ విష్ణువర్ధనునితో, కుంతలదేశమునుండి వచ్చిన బుద్ధవర్మ మొదలగు సేనానాయకులు, కొందరు కమ్మరాష్ట్రమున నధికారము బొందిరి. వీరుచతుర్థాన్వయులైన శూ

ద్రులనియు దుర్జయవంశస్థులనియు, శాసనములయందు పేర్కొనబడి యున్నారు

మల్లవర్మ వంశజులై రాజప్రతినిధులై వేంగీదేశమును పాలించిరి అప్పుడు దుర్జయవంశస్థులైన వీరి బంధువు లందరు వీరికి సామంతులై, కమ్మ రాష్ట్రములోని యుత్తరభాగమును బాలించుచుండిరి మున్నొకప్పుడు ఆంధ్రసామ్రాజ్యములో చేరి పశ్చిమ భాగములుగా నేర్పడియుండిన కుంతల, కొంకణ దేశములనుండి యేతెంచి కమ్మనాటియం దధికారము వహించి ప్రఖ్యాతి గాంచిన, యీ ప్రభువులె యా దేశములోని వివిధ భాగములకు బోయి యధికారము సలుపునపుడు మొదట కమ్మనాటిరెడ్లు, లేక కమ్మవారని వ్యవహరింపబడిరి గాని యన్యము గాదు," అని వర్ణింపబడియున్నది. దీనివలన కుంతల కొంకణదేశములనుండి వచ్చిన బుద్ధవర్మ వంశజులు, 1 చతుర్థాన్వయులనియు 2 దుర్జయ కులస్థులనియు తెల్లంబగుచున్నది మఱియు వారే కమ్మవారని వ్యవహరింపబడినట్లు విదితమగుచున్నది. అదియునుం గాక నా యుపోద్ఘాతమునందే, 1 కోటవంశము, 2 పోలినాయకుడు 3 కోటగంటి భూపతిరాజు, 4 కోట కేతరాజు, 5 కోట బయ్యాలమహా

దేవి, 6 కోట బేతరాజు, కోట గుణాంబ, 7 బుద్ధవర్మవంశము, కొండ పడమటి బుద్ధరాజు, 8 వెలనాటి సీమరాజులు, 9 బుద్ధరాజుకొడుకు రుద్రరాజు, మున్నగు వార లుదాహరింపబడి, కమ్మవారుగ బరిగణింపబడుచుండి నటుల వర్ణింపబడియున్నారు. ఈవిషయమును బలపరుచు ప్రమాణము, మరియొకటి గలదు. అది యేదనగా, ఆంధ్రుల చరిత్ర 2 వ భాగము 147 వ పేజీలో "దుర్జయకులస్థులు తాము విష్ణుపాదోద్భవుఁ మనియు, చతుర్థాన్వయుఁమనియు, తమతమ శాసనముల స్పష్టముగ చెప్పుకొని యున్నారు. కాకతీయులును దుర్జయవంశజులని, గణపతిదేవ చక్రవర్తినాటి శాసనములందు, జెప్పబడియుండుటం జేసి, వీరును విష్ణుపాదోద్భవులనియు, చతుర్థాన్వయులనియు, నూహింపవలసి వచ్చుచున్నది. ఈ యూహకుప్రబల ప్రమాణము చూపట్టుచున్నది. విష్ణుపాదసంభవులమనియు, చతుర్థాన్వయులనియు, చెప్పుకొన్న కమ్మనాటి రాజులు కమ్మవారితో సంబంధ బాంధవ్యములు నెరపియుండిరి కాకతీయమహాదేవరాజ పుత్రికయు, గణపతిదేవ చక్రవర్తి తోబుట్టువునగు, మేళాంబిక యను మైలమ్మను, చతుర్థవంశసంజాతుండును, నతవాటివిషయా

ధీశ్వరుండును, బుద్ధరాజు కొడుకునగు శ్రీమన్మాండ
లేశ్వరరుద్రరాజునకిచ్చి వివాహముచేయబడెను. ఈ
మహామండలేశ్వర రుద్రదేవరాజు కుమార్తె యగు,
బయ్యమాంబయను (బయ్యలమహాదేవి) చతుర్థవంశ
సంభూతుండును, ధనంజయ గోత్రుండును, ధాన్యవతీ పు
రాధీశ్వరుండును, రెండవ భీమరాజుపుత్రుడునగు కేత
రాజునకిచ్చి వివాహము చేయబడెను.

"శ్రీమన్మహామండలేశ్వర కాకతీయ గణపతిదేవ
చక్రవర్తి, తన ద్వితీయ పుత్రికయైన, గణపాంబను శ్రీ
ధాన్యవతీ పురాధీశ్వరుండును, ధనంజయగోత్రుండును
చతుర్థకులజుండును, మహామండలేశ్వరకోట కేతరాజుకు
మనుమండును, మహామండలేశ్వర రుద్రరాజు కుమా
రుండునునైన మహామండలేశ్వరకోట బేతరాజునకిచ్చి
మహావైభవముతో వివాహముజేసెను. కాకతీయులిట్లు
చతుర్థాన్వయసంభవులయినకమ్మవారితో సంబంధబాం
ధవ్యములనెరపియుండిరి" అనియున్నది. వీనివలనముఖ్యాం
శములు కొన్ని సుబోధములగు చున్నవి. దుర్జయకులస్థు
లగుకమ్మవారుతాముచతుర్థాన్వయులని తమశాసనముల
యందు జెప్పుకొనియున్నారు. కాకతీయులుగూడ దమ్ము
దుర్జయవంశజులుగనే వర్ణించుకొనియుండుటంజేసి వారు

నుచతుర్ధాన్వయులైయని యూహింపఁగియున్నది. మరియు జతుర్థాన్వయుల మని చెప్పుకొన్న కమ్మవారితో కాకతీయులు సంబంధ బాంధవ్యములు నెరపియుండిరి. వారు నుదమ్మ జతుర్థాన్వయులుగనే వర్ణించుకొనుచుండిరిబోలు. అందునకొకనిదర్శనమునుమాత్రముగై కొందము. కాకతీయమహారాజనకాయనయర్థాంగిగర్భమందు, గణపతిదేవచక్రవర్తికి తోఁబుట్టువై జనించిన మైలమ్మదేవిని బుద్ధరాజకొడుకగు రుద్రదేవరాజున కిచ్చి వివాహ మొనర్పబడెను. మరియు నీరుద్రరాజు కుమార్తెయగు బయ్యమాంబను కోట కేతరాజున కిచ్చి వివాహముజేసిరి. కాకతీయవంశజయు గణపతిదేవచక్రవర్తి ద్వితీయ పుత్రికయునగు, గణపాంబను కోటకేతరాజు మనుమడైన, బేతరాజునకిచ్చి వివాహముగావించిరి. ఈనిదర్శనములవలన కమ్మవారికిని కాకతీయులకును బాంధవ్యములు గలవని స్పష్టమగుచున్నది మరియు, కాకతీయవంశజ యగు మైలమ్మను రుద్రరాజునకిచ్చిరని చెప్పుటచేత రుద్రరాజాదులున్ను, కాకతీయవంశజయగు గణపాంబను కోట బేతరాజునకిచ్చినారని చెప్పుటచేత బేతరాజాదులున్ను, కమ్మవారని వ్యవహరింపబడుచుండినటుల ధృవమగుచున్నది.

కమ్మవారుగదమ్ము వ్యవహరించుకొనుచుండినవా
రిలో చేరిన రుద్రదేవరాజు తండ్రియగు కొండపడమటి
బుద్ధరాజు చరిత్ర ఆంధ్రులచరిత్ర 1 వ భాగము, 241
వ పేజీలో గలదు. అందీ బుద్ధరాజును 1 బుద్ధవర్మవంశ
ములోనివాడుగను 2 దుర్జయకులాభరణుడుగను, 3 జను
ర్ధాభిదమ్ముడుగను వర్ణించు శాసనములుగలవని యుదాహ
రింపబడియున్నవి. మరియు ఆంధ్రులచరిత్ర 2 వ భాగ
ము. 43 వ పేజీవలన కమ్మవారు తమ్ము 1 దుర్జయ
కులాభరణులుగను, 2 బుద్ధవర్మవంశములోని వారుగను,
3 జనుర్ధాభిదమ్ములుగను, చెప్పుకొనుచుండినటుల ధృవము
గుచున్నది. వీరిట్లు తమకన్వయించుకొన్న బిరుదుల
యర్థమెద్దియో యవి వారికులమును నిర్ధారించుట కెంత
మాత్రము సహకారులు కాగలవో, పరిశీలింతము.
మున్ముందు "దుర్జయకులాభరణులు" అను దానిని
గైకొందము. దీనిచే వీరు దుర్జయుడను మూలపురు
షుని సంతతివారని సూచింపబడుచున్నది. కానిదుర్జ
యుడే కులమువాడు? అతని వంశవృక్షమెట్టిది? కొన్ని
శాసనములలో నీవిషయము సవిస్తరముగనే వివరింపబడి
యున్నది. అందు ముఖ్యముగ గణపతిదేవచక్రవర్తి
యొక్క శాసనములో సూర్యవంశమున, మనువు సతని

వంశమున నిక్ష్వాకునతనివంశమున రఘువనతనివంశమున దాశరథియు నతనివంశమున గరికాలచోడుఁడు నతనివంశమున దుర్జయుఁడు నతనివంశమున కాకతిబేతరాజును జనించిరనియు దుర్జయుఁడు కాకతీయులకుఁ బూర్వుఁడనియు చోడులలోని వాఁడనియుఁ జెప్పఁబడియున్నది.

ఇక వారి "బుద్ధవర్మ వంశజులు" అను రెండవ బిరుదము యొక్క నివృత్తిని విచారింతము. వైదిక మతానుసారులగు బ్రాహ్మణులు శర్మయను నట్టియు, క్షత్రియులు వర్మయనునట్టియు, వైశ్యులు గుప్త యను నట్టియు శూద్రులు దాస యనునట్టియు, నామాంతములనుపయోగించుకొనుచున్నారు గదా. ఈ యాచారము మిక్కిలి పురాతనమైనది. దీనిని బట్టి వర్మాంత నాముఁడగు బుద్ధవర్మ క్షత్రియుఁడై యుండవలయును. ఇక నీతని వంశజులు క్షత్రియులని వేఱుగ జెప్పవలయునా! బుద్ధవర్మ సంతతివారుగ వర్ణింపఁబడు కమ్మవారుగూడ క్షత్రియులనుట నిస్సందేహము. ఈతనికిని ఈతని వంశజులకును వర్మయనునామచిహ్నము బ్రాహ్మణ మతావలంబనమునకు భిన్నముగనే సిద్ధమై యుండనోపును. దీనికొకదృష్టాంతము, కాకతీయ వంశోద్భవుఁడగు మల్యాలగుండ దండాధీశ్వరుని భార్య నిర్మాపజేసిన

ముదునూరి శాసనమునందు గానవచ్చుచున్నది. అందు

శ్లో॥ చతుర్థవంశ ప్రభవాస్త్రయోఽథ
శంభుంసమారాధ్య తపోఽభిరామాః॥
ధాత్రీపతిత్వమ్ (భువి) దుర్జయత్వం ।
వర్మాంతనామాపి నరేంద్రచిహ్నం॥

అనగా పిమ్మట ముగ్గురు చతుర్థవంశ సంభవులు శివునితపస్సుచే నారాధించి ధాత్రీపతిత్వమును దుర్జయత్వమును నరేంద్రచిహ్నమైనవర్మాంతనామమును,గూడ బొందిరి, అని యున్నది. దీనినిబట్టి వీరప్పటికి కొలది కాలమునకు బూర్వమే వైదిక మతావలంబనము గావించియుండినట్లును, వర్మయనుకులబిరుదములను బొందిసూర్యవంశికులలో జేర్పబడియుండినట్లును దెలియవచ్చుచున్నది.గాని లేఖకుడగుబ్రాహ్మణుని బుద్ధిచాతుర్యముచేవారు బ్రాహ్మణులవలనబొందిన క్షత్రియత్వనరేంద్రచిహ్నములు శివునివలన బొందబడినట్లుగ వర్ణింపబడి యున్నవి. ఇది ప్రాయశఃవారి క్షత్రియత్వ గౌరవము నపేక్షించి చేయబడిన తంత్రము మాత్రమేమై యుండవచ్చును. వీరికి నరేంద్రచిహ్నములు, క్షత్రియత్వమును నూతనముగ లభించినను, వీరాదినుండియు భూపాలురుగనే యుండిరి.

ఇక వీరిమూడవబిరుదమగు "చతుర్థాన్వయులు" అను వాక్యాంశమును చర్చింతము. చతుర్థాన్వయులనగా నాల్గవపేరు గలవారని యర్థము. "నాల్గవపేరు" అను పదమునకు పెక్కులర్థములు గలవు. వర్ణములలో నాల్గవదియగు శూద్రజాతి యొక్క నామమైనను గావచ్చును. చక్రవర్తి, మహారాజు, రాజు, మండలేశ్వరుడు, అను నల్వురిలో మండలేశ్వరుని యొక్కయు దన్నంతటి యొక్కయు పేరైన గావచ్చును. లేక యిదియు నదియును గాదేని యిది యేవగింపును జాత్యభ్యసూయను స్ఫురించు వ్యంగ్యార్థకముతోనైన ప్రయోగింపబడి యుండనోపును. ఈకడపటియర్థమే యథార్థమగునేని వారిట్టి యేహ్యమగు వ్యవహార నామమునకియ్యకొనుట చాలక దానిని గౌరవాస్పదమగు బిరుదముగగూడ నేల నంగీకరించిరి యని కొందరు శంకింపవచ్చును. ఇట్టి శంకలకు సమాధానము కడుసులభము. వీరు వైదికమతమందు నూతనముగ ప్రవేశించి యుండినందున నట్టివ్యవహారమునకు మారొడ్డజాలక యూరకొని కాలము గతించినకొలంది దాని యేహ్యత్వమును మరచిపోయి తమబిరుదావళిలోనికిఁజేరనిచ్చి యుందురు. ఇక పైవానిలో శూద్రపరమగు మొదటి యర్థమును

విచారింతము. దీనిని మొట్టమొదట ప్రతిపాదించినది "యాంధ్రక్షత్రియ...." యేకాని యది తనయర్థమును తదనుగుణమగు దనవాదమును సమర్థింపదగు ప్రమాణములు లభింపనిచేగాబోలు గొంతవఱకు వెనుక ముందాడి యున్నది. దీని వాదమునకు దగిననిదర్శనములు ప్రస్తుత పరిస్థితులయందైన లభింపకపోవుటవలన దీని సంశయావస్థ యనుమతించెను. కమ్మవారు దాస్య వృత్తిచే జీవించుచుండి యాత్మగౌరవా నపేక్షకులయి యున్న యెడల దానివాదములకు ప్రబలాధారములు లభించి యుండెడునవి. అందునకు విరుద్ధముగ వారు పూర్వకాలమునుండియు నాయుధోపజీవులై యుండి రాజ్యాధికారముల సాగించినందువలనను ప్రస్తుత కాలమందు గూడ స్వతంత్రజీవనులయి శూద్రధర్మములకు లోను గాకుండుటవలనను "ఆంధ్రక్షత్రియ" తలక్రిందు గావలసి వచ్చినది. కమ్మవారాపద్ధర్మముగ నయిన శూద్రవృత్తుల నవలంబించుచుండుట నేకాలమునను కని విని యెఱుంగముగదా.

ఇంతియగాదు. కమ్మవారు సందిగ్ధార్థమగు చతుర్థాన్వయ నామముతో వ్యవహరింపబడి యుండిరి. గాని శూద్రులుగా నెచ్చటను స్పష్టముగా పేర్కొనబడియుం

దలేదు. వీరు యథార్థముగా శూద్రులేయయియుండి శూద్రులుగనే యెంచబడుచుండిన యెడల నా యంశ మేల వివరింపబడి యుండదు? మంగలి శూద్రులకెల్ల శ్రేష్ఠుడుగ జెప్పబడియుండలేదా? తదితర సేవాజీవకులును శూద్రులుగ బరిగణింపబడి యుండలేదా? కమ్మవారును వీరిలో జేర్పబడి యుండినయెడల నేలజేర్కొనబడియుండరు? కావున కమ్మవారు శూద్రులుగారు. ఎవ్వరును వారిని శూద్రులుగ నేకాలమునను బరిగణించి యుండలేదు. వీరు దుర్జయ వంశీకులయియుండి బౌద్ధ జైనమతావలంబనముచే గోల్పోయిన క్షత్రియత్వమును వైదికమత స్వీకరణముచే దిరిగి సంపాదించు కొనినవారగుటంజేసి వారికీయేహ్యత్వమును స్ఫురించు నామము మేలమున కొసంగబడియె గాని వేరుగాదు. ఇది యా వైదికమత ప్రవర్తకులచే నీయబడినదే. దీనికొక సాదృశ్యమును గూడ నుదాహరించుచున్నాము. అందువలన మాయభిప్రాయమునకు బలము చేకూర గలదు.

విధాత కుబేరుని గూర్చి "నాల్గవ వానిగా జేసితి" నని నుడివియుండెను. నాల్గవవాడనగా నాల్గవ దిక్కున కధిపతియని భావము గాని శూద్రుడని కాదు. బ్రాహ్మణులవలె విధాతయు నిటుల మేలమున కాడెనే

గాని వేరుగాదు. నిరాధారములగు నిట్టిమేపుమాటల నూతగా గాని యేశాసనములయందును ఏచరిత్రముల యందును ఏ యైతిహ్యముల యందును క్షత్రియోత్తరులుగ వర్ణింపబడి యుండని కమ్మవారిని, శూద్రులనుట యతి సాహసము. కాకతీయులను సాగివంశజులను కమ్మవారికిని యెడతెగని సంబంధ మొక్కప్పుడుండెను. వీరు మువ్వురును కరికాలచోడ వంశ సంభూతుడైన దుర్జయుని సంతతిలోని వారు. ఈ విషయ మనేక శాసనములచే సిద్ధాంతీకరింప బడుచున్నది. మరియు, సాగివంశమువారును, కాకతీయులను, క్షత్రియులుగా ననేక ప్రదేశములయందు జేర్కొనబడి యున్నారు. ఏకగోత్ర సంభవులుగా వర్ణింపబడిన వారిలో నిద్దరు క్షత్రియులును, మూడవవాడు శూద్రుడు నగుటయెట్లు సంభవించును! కమ్మవారికీ యపభ్రంశ విఖ్యాతి సందిగ్ధాకన్ముగు వారిబిరుదమువలన సంభవించెనుగాని వేరు గాదు. దీనికి నిదర్శనముగ కాకతీయులయొక్కయు సాగివంశమువారి యొక్కయు క్షత్రియత్వము నీక్రింద నిరూపించుచున్నాను.

## కాకతీయులు

వీరాంధ్రదేశాది మవాసులు. వీరు ప్రథమమున బౌద్ధజైన మతావలంబకులయి యుండి, వైదికమత

ప్రచారకు లీ దేశమున నడుగిడగనే, వైదిక మతమును స్వీకరించిరి. తమ నవీన మతావలంబన మాదిగ వారుపనయనాది వేదోక్త సంస్కారముల గావించుకొనుచుండి సూర్యవంశ క్షత్రియులుగ బరిగణింప బడసాగిరి. అంతకు బూర్వము కాకతీయులలో నెవరును తమ వర్ణము మొదలగు వివరములనే సందర్భమునను ఉదాహరించి యుండలేదు స్వవర్ణ నిరూపణమునకు గడంగి తమ్ము సూర్యవంశక్షత్రియులుగా చెప్పకొనినవారిలో గణపతి దేవచక్రవర్తి ప్రథముడు. ఇతడు కాకతీయ మహాదేవరాజునకు బయ్యాంబవలన గలిగినపుత్రుడు. (శైవబ్రాహ్మణుల కాణీము లూడబెరుకబడి వైదిక బ్రాహ్మణులకొసంగబడినది యీతనికాలముననే.) ఇతని పూర్వులెవరును తమవర్ణమును నిరూపింపలేదు. అట్లు నిరూపింపక యుండుట బౌద్ధ జైన మతము నవలంబించి యుండుటచేతనేగాని వేరుగాదు. కాకతీయులిట్లు మధ్యకాలమున వైదికమతమును స్వీకరించుటచేతనే విద్యానాధకవి,

శ్లో॥ తాదృగ్జన్యమలోకభాగ్యవిధవా
డింబ్రాడబ్భ్రా దారకై॥

క్షోణ్యాం క్రీడితుమిచ్ఛుభిశ్చిరతరం
సంప్రార్థితః పద్మభూః ।
అత్యర్కేందుమహః ప్రశస్తిమసృ
జదన్యం కాకతీయాన్వయం ।
తస్మిన్ సంప్రతి వీరరుద్రవపుషా
జాగర్తి లక్ష్మీపతిః ॥

శ్లో॥ సాహ్రాసాంశవ సైంధవంచమహతీ
తేనోద్వ్యుక్తేనిమ్నగే తేజాతే రఘునీ
గఙ్గైర్వ్యజయిని శ్రీకాకతీయాన్వయే॥

అనగా గుణజాలమున కాలవాలమైన కాకతీయ వంశము ముందర సూర్యవంశమును చంద్రవంశమును, లొంగిపోయెను, అని వక్కాణించి యున్నారు. దీనినిబట్టిచూడ గాకతీయులు సూర్య చంద్ర వంశములకు భిన్నమైన క్షత్రియవంశముగా నెంచబడుచుండినటుల దోచుచున్నది.

మరియు "ఆంధ్ర క్షత్రియులు వాదోప వాదములు" అను గ్రంథము యొక్క 11,12,13, 14 పేజీలలో గణపతిదేవునకు పూర్వము కాకతీయ వంశారంభము వ నున్నట్లొక శాసనము వివరింపబడినది. దానిన్క్రింద జూపెదను.

శుభమస్తు.

"నమస్తుఙ్గ శిరశ్చుంబి చంద్రచామరచారవే
త్రైలోక్యనగరారంభ మూలస్తంభాయ శంభవే।
హాకేర్లీలావరాహస్థదంష్ట్రాదండస్సపాతువః
హేమాద్రి కలశాయత్ర ధాత్రీఛత్ర శ్రియాందధే।
సృష్ట్వాధాతారవిశశిసుతే విశ్వసంరక్షణార్థమ్
ధ్యాతో దేవైః పునరపివిభుః ప్రార్థితః క్షత్రియేషు।
సృష్టశ్చాసీత్ ప్రథితయశసంకాకతీయాఖ్యవంశమ్
తస్మిన్ రుద్రో నృపతివపుషా ప్రాదురాసీత్ మహాత్మా।
ఆసీత్ పూః కాకతీయాఖ్యా రాజ్ఞాంలోకేయశస్వినీ
ఆంధ్ర దేశధరాపద్మమధ్యకోశపదస్థితా।

.... .... .... .... ....

తాంపురీం ఓరుగల్లాఖ్యామావసత్ రాజవల్లభః॥
కాకతీయమహారాజ వంశదుగ్ధాబ్ధిచంద్రమాః॥
మహాదేవఇతిఖ్యాతో రాజా సర్వగుణాన్వితః
సోప్యుమాంశంభువత్కన్యాం
ఉమ్మక్యాంబాంమనోరమాం
భూధరేంద్రసుతారస్నిగ్ధాముపయేమేమహామతి;
తస్యామానిరభూత్ శ్రీమాన్ మహాదేవప్రతాపవాన్।
ప్రతాపరుద్రరాజాసౌకందర్పఇవమూర్తిమాన్

వీర్యసౌజన్యధైర్యాది సద్గుణైశ్శుభలక్షణైః ।

.... .... .... .... ....

అతీతేబాణబాణేభగణితే శకవత్సరే

శకాబ్దేపంచపంచాశదుత్తరేఽష్టశతేగతే

సంప్రాప్తేవిజయాబ్దేస్మిన్ శ్రీరుద్రనృపతిస్స్వయమ్ ।

(అనంతపురాగ్రహారశాసనము.)

1. ఉన్నతమగు శిరస్సునందు బాలచంద్రునిచే మిక్కిలి రమ్యమై విలసిల్లుచు త్రిలోకములను గొప్పపట్టణమును సృజించుటకై యారంభమున నాటబడినప్రధాన స్తంభమోయనునట్లున్న శంభుసుఖమునుగల్గించు పరమ శివునకు నమస్కరించెద.

2. ఏభూమి కనకమయమగు మేరుపర్వతమును కలశముగ జేసికొని ఏలాసాగ్రము వరాహ రూపమునొందిన శ్రీమహావిష్ణువుయొక్క కోరను దండముగ జేసికొని గొప్ప గొడుగువలె నుండెనో, అట్టి లీలావరాహముయొక్క దంతము (అనగా భూగోళమునెల్ల నుద్ధరింప సమర్థమైన దంతము) మిమ్ముల గాపాడుగాత !

3. బ్రహ్మ (సృష్టికర్త) ప్రపంచమునెల్ల గాపాడుటకై సూర్య చంద్రవంశముల సృజించెను. మరల దేవతలచే బ్రార్థితుడై యద్దేవుండు భూలోకమును గాపాడు

టకై కాకతీయుల వంశమును సృజించెను మరియు నా వంశమునందు శ్రీ పరమేశ్వరుడు నరపతి స్వరూపమును ధరించి రుద్రడను పేరుగలిగి యుత్పత్తినొందెను

4 కాకతీయ రాజులకు మిక్కిలి ప్రశస్తమైన పట్టణము ఈ ఆంధ్రదేశమనే కమలములకు నడుమనుండు కర్ణికవలె నుండును (అనగా ఆంధ్రదేశ మధ్యభాగమున కాకతీయులకు ప్రధాన పట్టణముండెననుట)

5 అయ్యది ఓరుంగల్లు అను పేరుచే ప్రశస్తిం జెంది యుండెను ఆ పట్టణమునందు కాకతీయ మహారాజుల వంశమను పాల సముద్రమునకు చంద్రునివలె ప్రకాశించుచు, మహాదేవుండని ప్రఖ్యాతిగాంచి రాజగణో పేతుండును రాజులకెల్ల అధిపతియునైన రాజుండెను. అతడు పార్వతీదేవిని సదాశివుండు పరిణయము చేసికొని నట్లు ఉమ్మక్కాంబయను మిక్కిలిసౌందర్యవతియగు రాజకన్యను వివాహము చేసికొనెను

6. 7 ఆ పట్టపు రాణియందు మిక్కిలి సంపన్నుండును, మహాదేవునివంటి ప్రతాప శాలియునగు ప్రతాపరుద్రుండనురాజు మన్మథుండు మూర్తిమంతుండై యున్నాడోయనునట్లు సహజములగు వీర్యసౌదన్యశౌర్యాది సద్గుణములతోడను, మహారాజలక్షణములతోడనుకూడి

జననమొందెను. 855వ, యెనిమిదివందల యేబదియైదవ శకవత్సరము గడచిన పిమ్మట విజయ వత్సరము నందు రుద్రనృపతి, తాను .... .... ...

ఈశాసనమునందుఁ గాకతీయులు సుక్షత్రియులని స్పష్టముగ నున్నది. ఇది మహమ్మదీయులకుఁ బూర్వపుది. గణపతిదేవునకుఁబూర్వపుది. తక్కిన విశేషములు ముందు వివరించెదను. కాలము స్పష్టముగ శకాబ్దములు 855 అని "బాణబాణే భగణితే" "పంచపంచాశదుత్తరే అష్టశతేగతే" అను వాక్యములు చెప్పుచున్నవి. ఇది 855+78=933 క్రీ॥ శ॥ అగుచున్నది. కావున కాకతీయు లారంభము నుండియు క్షత్రియులమనియే వ్రాసికొనుచు వచ్చిరి" అనియందు వ్రాయబడియున్నది. కాకతీయులు క్షత్రియులు గారని మేమును తలంచుటలేదు. గాని కాకతీయులాదినుండియు సూర్యవంశపువారుగ నేపరిగణింపబడుచుండిరనుట మాత్రము కల్లయందుము. ఈపై శాసనముసూర్యచంద్ర వంశములను సృజించిన తరువాత దేవతలచే ప్రార్థితుడై భూపరిపాలన నిమిత్తము పరమేశ్వరుడు కాకతీయులను వేరుగా సృజించినట్లు బోధించుచున్నది. ఇట్లు గణపతి దేవునకు బూర్వపు శాసనములు కాకతీయులను

సూర్య చంద్ర వంశములకు భిన్నమయిన క్షత్రియకుల ముగా చేర్కొనుచున్నవి. కమ్మవారును కాకతీయులును దుర్జయ కులస్థులని కొన్ని శాసనములును గణపతి దేవుడాదిగ గొందర కాకతీయులను సూర్యవంశజులుగా మరి కొన్ని శాసనములును నిరూపించు చుండుట నెరుంగుదుముగదా. వీనిని బట్టిచూడ వైదికమత ప్రచారకులబోధనము చే ప్రథమమున వైదిక మతమవలంబించిన కాకతీయులు సూర్యవంశపు క్షత్రియులుగాను అటులాచరింపక కలినిషేధ ధర్మములనులులోనికి వచ్చిన తరువాత వైదిక మతమవలంబించిన కమ్మవారు గూఢార్ధముగ చతుర్థాన్వయ నామముతోను వ్యవహరింపబడినట్లు తెల్లమగుచున్నది. ఒక్క కుదుటిలోనివారి యందున జాతివైషమ్య ముద్భవించుటకు వైదిక మతప్రచారకుల కపటపు చెయిదమే కారణముగాని వేరుగాదు. ఈ మా యభిప్రాయము. నీ యమలాపురాగ్రహార శాసనము బలపర్చు చున్నది. మరియు నీశాసనమున మానవ సంరక్షణార్థము బ్రహ్మదేవుడు సూర్య చంద్ర వంశ భిన్నమగు కాకతీయాఖ్య క్షత్రియాన్వయమును ప్రత్యేకముగ సృజించెనని వక్కాణింపబడి యున్నది. ఇది కేవల మాత్మేష్టోక్తియే. అటుల నెంచక యది యథార్థముగనంగీకరించి పెనుగులాడువారలిట్టివి కమ్మ

వారిమీఁదఁగూడ నుపయోగింపబడినదని యెయున్నా, శ్రీనాథవిరచితమగు భీమేశ్వరఖండమున కమ్మవారు శూద్రులని ధ్వనించునటుల శ్రీహరిపాదపద్మములయందు బుట్టినారని వర్ణింపబడియున్నారు. ఇంగిలీజులకు నవ్వు బుట్టించునీవిపర్యస్తవర్ణనముల విమర్శింపజూచుటకన్న వైరితనముండదు గాన, నవివైదిక మతప్రచారకుల కపటనాటకమునందొకరంగముమాత్రమని చెప్పి తొలఁగిపోవుచున్నాను.

యీపై యంశముల జూడ నాదినుండియు భూపరిపాలకులై యుండిన కాకతీయులు బౌద్ధజైనమతముల నవలంబించి నంగున. సూర్యచంద్ర వంశములకు. భిన్నమైన క్షత్రియ శాఖగా చేర్కొన బడుచు పిమ్మట వైదికమతమును స్వీకరించిన యనంతరము సూర్యవంశపు క్షత్రియులుగా పరిగణింప బడిరని, తెలియు చున్నది. ఈ కాకతీయులును. కమ్మవారివలెనే, దుర్జయకులజులమని, బాహాటముగా, చెప్పుకొనియున్నారు. చేబ్రోలు శాసనము నైజాము రాష్ట్రములోని, పాఖాలశాసనము, గుంటూరు మండలములోని మోటుపల్లి శాసనము, కాకతీయులు, దుర్జయకులజులని వేనోళ్ళ బలుకుచున్నవి. మరియుకమ్మ వంశజుడగు కొండపడమటిబుద్ధరాజుయొక్క నర్సారావుపేట తాలూకా లోని నా

డెర్ళశాసనము బాపట్లతాలూకాలోని చేబ్రోలు శాసనము ను, కమ్మవారు దుర్జయ కులాభరణుని ప్రవచింపుచున్నవి. ఇట్టుల కాకతీయుల శాసనములును, కమ్మవారి శాసనములును, కాకతీయులును, కమ్మవారును, కరికాల చోడునివంశములోని వాడైన దుర్జయుని కులమువారని చెప్పుచుండుట చేతను, వీరుభయులు సంబంధ బాంధవ్యములు కలవారగుటచేతను కమ్మవారును కాకతీయులును ఏకశాఖకు జెందినవారని ధృవమగుచున్నది. మరియు రెండవ ప్రతాప రుద్రదేవచక్రవర్తి కాకతీయ వంశములో జనించియు కమ్మవాడుగ వ్యవహరింప బడుటచే కాకతీయులును కమ్మవారును ఏకవంశసంజనితులని విదితమగుచున్నది. మరియు సాగివంశము వారుకూడ నీవంశములోని వారేయని యీ క్రింద నుదాహరించు చరిత్రవలన విదితమగు

## చా గి వా రు

చున్నది—చాగివారిలో రెండుశాఖలు గలవు. అందొకటి గుడిమెట్టును రాజధానిగా గలిగి నందిగ్రామసీమను పరిపాలనము చేసెను. రెండవది పల్నాడును పరిపాలించెను. పల్నాటి చాగివారు హైహయవంశజులైన కాకతీయులని పేర్కొనబడి యున్నారు. గుడిమెట్ట చాగివారు దుర్జయకులాభరణులనియు వసిష్ట

గోత్రమువారనియు సూర్యవంశమువారనియు పేర్కొన బడియున్నారు. చాగివంశపు రాజుల యొక్క శాసనములు కృష్ణామండలములోని నందిగామ సీమలో నున్న గుడిమెట్ట ముక్త్యాల అనుమంచిపల్లి పెనుగంచిప్రోలు నవాబుపేట మొదలగు ప్రదేశములందును బెజవాడలోను గానంబడుచున్నవి. నందిగామ తాలూకా యందలి ముక్త్యాల గ్రామములో నున్న చెన్నకేశవస్వామి దేవాలయముయొక్క తూర్పు ప్రాకారమునకు సమీపమున పాతబడియున్న నాగులబండయను స్తంభముమీద నొక శాసనము గానవచ్చినది. అందువిష్ణు నాభినుండి బ్రహ్మజనించెననియు నతనివలన దుర్జయుడు పుట్టెననియు నతనివంశమున ముప్పరాజు జనించెననియు నతనివంశమున గొంకదోరపరాజును నతనికి పోతరాజును నాపోతరాజునకు రాజాంబికయందు త్యాగరాజును (చాగిరాజును) నతనికి దోరపురాజును నతనికి చాగిపోతరాజును జనించిరని చెప్పబడియున్నది. గుడిమెట్టలో లభించిన యొక శాసనములో చాగిదోరపరాజునకు చిమ్మాంబికయందు పోతరాజు జనించెనని వ్రాయబడియున్నది. ఈ ప్రమాణములను బట్టిచూడ చాగివారు దుర్జయకులాభరణులనియు క్షత్రియులు కమ్మ శాఖలోని వారనియు తెల్లమగుచున్నది. మరియు ఆంధ్రుల

చరిత్ర రెండవభాగము 9 వ ప్రకరణము 255 వ పేజీలో "ఈ చాగివంశవర్ణన సందర్భమున చాగిరాజులును వర వాటి సీమనుబరిపాలించిన బుద్ధరాజ రుద్రరాజ మాధవరాజ ప్రభృతులును ఒక కుదుటిలోని వారుగనే కాన్పించుచున్నారు" అని చెప్పబడియున్నది. ఈ బుద్ధరాజాదులు కమ్మవారుగ వ్యవహరింపబడుచుండిరని నిరూపించి యుంటిమిగదా వీరును చాగివారు నేకవంశజులైనటుల నాంధ్ర చరిత్రకారుడు నిర్ధరించియున్నాడు. గావున నీయుభయులు నొక్క వర్ణమువారని వేరుగజెప్ప నవసరముండదు. అదియునుం గాక, ఆంధ్రచరిత్ర 3 వ భాగము 403 వ పేజీయందు "వినుకొండ రాజ్యమును కమ్మసేనాని సాగిగన్నమనాయడను గన్నక్షితిపాలుడు రాజ్యము చేయుచుండెను" అని యున్నది. దీనినిబట్టి యీచాగివారిలో కొందరుకమ్మవారుగగూడ పేర్కొనబడు చుండినట్లు విదితమగుచున్నది. ఈ పై ప్రమాణములవలన కమ్మవారు కాకతీయులు, సాగివంశమువారు నను మూడుశాఖలును గరికాలచోడుని వంశములోనివాడైన దుర్జయుని సంతతి యని తెలియవచ్చుచున్నది. కావున నీ మువ్వురు నొక్కకుదుటి వారనుట నిస్సందేహము.

ఇట్లు కాకతీయులును, కమ్మవారును, చాగివారును దుర్జయవంశజు లయియుండినందువల్లనె వీరిలో నొండొరులకు సంబంధ బాంధవ్యములుండుట సంభవించెను. నూతనమత స్వీకరణ సమయమున వారికి సిద్ధించిన నామభేదములందున కెట్టి యడ్డంకిని కలిగించియుండలేదు. మతస్వీకరణానంతరమునగూడనివి కొండొకకాలమువరకు సాగివచ్చినవి. గాని రానురాను వైదికమతముయొక్క కట్టుబాట్లు హెచ్చినకొలంది నవి నశించినవి. ఈసంబంధవినాశమీమూడు తెగలవారి సందుననే కలిగియుండినయెడల నెక్కుడాశ్చర్యకరముగ నుండనోపదు. అది క్రమక్రమము నముదిరి, ప్రత్యేకశాఖలయందే వ్యాపింప మొదలిడి యొక్కొక్కదానిని పెక్కు లంతశ్శాఖలుగ జీల్చివైచెను. వానియందుగూడ నొండొంటికి సంబంధ బాంధవ్యములు లేకుండ జేసివైచెను. కమ్మవారిలో మట్టుకు ఓల్లర తెగలు పెక్కు లేర్పడి, యొకదానిపొత్తు వేరొకదానికి రుచింపని దుస్థితియందున్నవి గదా! ఇదియంతయు వైదికమత మాహాత్మ్యముగాని వేరుగాదు. ఇంతదనుక వివరింపబడిన చరిత్రమునుబట్టి కాకతీయులును కమ్మవారును చాగివంశమువారును గరికాలచోడుని వంశములోనివారైన దుర్జయుని సంతతివారనియు, నాంధ

దేశాదిమ వాసులనియు, నాదినుండియు నీ దేశమును పరిపాలించిన క్షత్రియులనియు, ప్రథమమున బౌద్ధజైన మతముల నవలంబించియుండి కొంతకాలమునకు వైదిక మతస్వీకరణము గావించి వేరు వేరు శాఖలయిరనియు, గ్రాహ్యంబగుచున్నది. ఇట్లయ్యు కాకతీయవంశములోని వారమని చెప్పుకొను మండపాటివారున్న, చాగివంశములోనివారమని చెప్పుకొను వత్సవాయవారున్న, కమ్మవారుగ వ్యవహరింపబడిన కోటకేతరాజ వంశములోనివారమని చెప్పుకొను దాట్లవారును, వర్తమాన కాలంబున సూర్యవంశమువారుగ వ్యవహరింపబడుచున్నారు. కమ్మవారన్నదో శూద్రులుగా పరిగణింపబడుచున్నారు. ఆకారణమువలన నీమండపాటివారును వత్సవాయవారును దాట్లవారును కమ్మవారిని యాత్మవంశీయులుగ నంగీకరింప నొల్లకున్నారు. తమ్మును సూర్యవంశజులుగ జేర్కొనుచు, కమ్మవారిని భిన్నజాతివారుగ దోషింపుచున్నారు. మరియు వారు తమ్మాంధ్ర క్షత్రియులుగ వర్ణించుకొను చున్నారు. ఆంధ్రక్షత్రియత్వమునకును సూర్యవంశత్వమునకును నెట్టిసంబంధమో తోచకున్నది. సూర్యవంశము వైదికమతములోనిది. ఆంధ్రదేశమున పూర్వము వైదికమతములేదు. సూర్యవంశములేదని వేరుగ జెప్పనేల? కావున వీరాంధ్రేతరు

లగు సూర్యవంశజులైన గావలయు, లేక సూర్యవంశీయేతరులగు నాంధ్రక్షత్రియులైన గావలయు. వారాంధ్రక్షత్రియులని శాసనచరిత్రాదులు నిరూపించుచున్నవి. గావున వారు సూర్యవంశజులు గాక యాంధ్రక్షత్రియులు మాత్రమే యని స్పష్టమగుచున్నది. మరియు బెక్కుశాసనములయందు వీరును కమ్మవారు నేక వంశజులుగ వర్ణింపబడియున్నారు. వీరాంధ్రక్షత్రియు లనుట నిస్పష్టముగావున వీరిసహోదరులగు కమ్మవారుగూడ నాంధ్రక్షత్రియులనుట నిస్సందేహము.

ఇక నీకమ్మవారు శూద్రులో క్షత్రియులో ధర్మశాస్త్ర ప్రమాణముల ననుసరించి చూతము.

## ధర్మశాస్త్రములు - శూద్రులు

శూద్రవర్గములో, సచ్ఛూద్రులు, శూద్రులు, అతిశూద్రులు నను నంతశ్శాఖలు గలవు. ఈశాఖలలో నెల్ల సచ్ఛూద్రులు మిన్నలు. ఇందునకు దృష్టాంతములు.

శ్లో॥ ఆర్ధికః కులమిత్రశ్చ గోపాలో దాసనాపితౌ ।
ఏతేశూద్రేషు భోజ్యాన్నాయశ్చాత్మానం నివేదయేత్ ॥

మనుస్మృతి, అ 4. శ్లో 253.

శ్లో॥ శూద్రేషు దాసగోపాలకుల మిత్రార్ధశీరిణః ॥

భోజ్యాన్నానాపిత శ్చైవ యశ్చాత్మానం నివేదయేత్।

యాజ్ఞవల్క్యస్మృతి ఆచారకాండ శ్లో 166.

శ్లో॥ దాసనాపిత గోపాలకుల మిత్రార్ధశీరిణః। ఏతే శూద్రేషు భోజ్యాన్నాయ శ్చాత్మానం నివేదయేత్ । -

పరాశరస్మృతి. అ. శ్లో 21.

ఈ శ్లోకముల తాత్పర్యమేమనగా 1. దాసుడు, 2. నాపితుడు (మంగలి), 3. గోపాల (గొల్ల), 4. కుల మిత్రుడు, 5. అర్ధశీరి, 6. ఆత్మనివేదకుడు అను నార్గుర శూద్రుల భోజనమును ద్విజులు భుజింపవచ్చును. ఇట్లీ యార్గురిచేతి భోజనమును బ్రాహ్మణులు భుజింపవచ్చు ననుటచేత శూద్రులలోకెల్ల వీరలధికులని తేలుచున్నది. పరాశరమాధవీయమందు "సచ్ఛూద్రవిచారః" అను తలపేరుగల యుపోద్ఘాతమందు చెప్పబడియుండు వంశముల జాడ వీరార్గురును సచ్ఛూద్రులని ధృవమగుచున్నది. మరియు,

శ్లో॥ నరాణాం నాపితో ధూర్తశ్చ

ద్రేభో పృథిగస్స్మృతః।

అనగా నాపితుడు (మంగలి) నరులలోకెల్ల ధూర్తుడు (మోసముచేయువాడు) అనియు, శూద్రులలో

కెల్ల నధికుడనియు భావము. అదియునుంగాక (సచ్ఛూ ద్రా గోపనాపితౌ) అను నార్యోక్తి ననుసరించి నాపితుడు, గోపాలుడు, సచ్ఛూద్రులని తేలుచున్నది. ఈ ప్రమాణముల ననుసరించిచూడ శూద్రులమని చెప్పుకొనువారెల్లరు నీసచ్ఛూద్రులకన్న తక్కువయని ధృవమగుచున్నది. ఈసచ్ఛూద్రుల జన్మప్రకారమునుగురించి శాస్త్రము లిట్లు వక్కాణించుచున్నవి.

శ్లో॥ శూద్రకన్యా సముత్పన్నో ।
బ్రాహ్మణేన తు సంస్కృతః ॥
సంస్కారాత్తు భవేద్దాస ।
అసంస్కారాత్తు నాపితః ॥

శ్లో॥ క్షత్రియా చ్ఛూద్రకన్యాయాం ।
సుతో జాయేత నామతః ॥
సగోపాల ఇతిజ్ఞేయో ।
భోజ్యోవిప్రైర్న సంశయః ॥

శ్లో॥ వైశ్యకన్యా సముద్భూతో
బ్రాహ్మణేన తు సంస్కృతః ।
వహ్యోద్రిక ఇతిజ్ఞేయో,
భోజ్యో విప్రైర్న సంశయః ॥

ఈ క్షత్రియుండు బ్రాహ్మణునివలన బుట్టిన వారిలో షోడశకర్మలచే సంస్కరింపబడినవాడు దా

డు; సంస్కరింపబడనివాడు నాపితుడు; క్షత్రియునివలన శూద్రస్త్రీయందు బుట్టినవాడు గోపాలుడు; వైశ్యుని వలన శూద్రకన్యకయం దుద్భవించినవాడు కులమిత్రుడు; క్షత్రియస్త్రీయందు బ్రాహ్మణునకు బుట్టినవాడు ఆత్మనివేదకుడు. శూద్రులలో కెల్ల నధికులుగ నెంచబడు సచ్ఛూద్రుల జన్మప్రకార మిట్టుల సాంకర్య భూయిష్ఠమైయున్నదని స్మృతులు వాకొనుచున్నవి. ఎట్టి జన్మసాంకర్యము నెరుంగని కమ్మవారు వీరికన్న నధికులుగదా! అప్పుడు వారు శూద్రేతరులు గాగలరు గాని శూద్రులెట్లు గాగలరు! అదియునుంగాక,

శ్లో॥ పరిచర్యాత్మకం కర్మ
శూద్రస్యాపి స్వభావజం॥

భగవద్గీత.

ద్విజులకు పరిచర్యచేయుటయే శూద్రునకు స్వభావజన్యమయిన కర్మయని భగవద్గీత వాకొనుచున్నది. దాని కనుగుణముగ నేడు శూద్రులలో కెల్ల నధికుడుగ జెప్పంబడిన మంగలి మొదలుకొని తక్కువజాతులెల్ల ద్విజులమని చెప్పుకొనువారికిని కమ్మ, వెలమ, రెడ్డి, కాపు మున్నగు శాఖలవారికిని పరిచర్యచేయుచున్నాడు. కమ్మవారన్నరో యిట్టుల సేవకవృత్తియందుండక

సేద్యోపజీవులై స్వతంత్రజీవనులై యున్నారు. గౌర
వాస్పదమగు నిట్టి సాంఘికస్థితి ననుభవించుచుండు
కమ్మవారు శూద్రులనుట యెట్లు పొసగును! పై ప్రమా
ణముల ననుసరించి వారు క్షత్రియులుగాని తదితర
క్షత్రియేతరులుగాని యైయుండనోపుదురు. అదియునుం
గాక యీకమ్మవారిట్టి హీనస్థితిసంభవించినను ఒరు
లకు సేవకులై యుండక భట్టులాదిగాఁగల్గు స్తోత్రపాఠక
బృందముల గల్గి దుష్టశిక్షణ సాధురక్షణాది శూర
కర్మలు గలిగి ధైర్యగాంభీర్యాది వీరగుణంబులతో
దనరారుచున్నారు. ఇట్టివీరస్థితిని పరిశీలించినవాడెంతటి
మందమతియయినను, వీరలు శూద్రులుగాక క్షత్రియు
లని గ్రహింపకపోడు. మరియు, స్మృతీతిహాసములయం
దును, వ్యాకరణాది శాస్త్రములయందును, సచ్ఛూద్ర
శూద్రాలత్య శూద్రులలోగల యంతఃశాఖలు వేరు
వేరుగా పెక్కుచోటుల నిరూపింపబడియున్నవి. గాని
కమ్మవారా తెగల సమూహములో నెందును చేర్పబడి
యుండలేదు. ఈదృష్టాంతమునుబట్టి చూడ నాయా
గ్రంథకర్తలు కమ్మవారిని శూద్రులుగా నెంచియుండ
లేదని స్పష్టమగుచున్నది. ఇదిగాక మరియే గ్రంథము
లోను కమ్మవారు శూద్రాంతశ్శాఖగ చేర్పబడి
యుండలేదు. శూద్రేతరవర్ణత్రితయమునందును చేర్ప

బడియుండలేక. దానిఁబట్టి వారు ద్విజులుగా నోపరం
మరా? వైదికమతమున ద్విజద్విజేతరులను రెండు
తెగలుతప్ప మూడవదిలేదు వీరు ద్విజేతరులగు శూ
ద్రులుగారని నిరూపింపబడియున్నది గదా? ఇక వారు
ద్విజులుగాక మఱియేరు గాఁగలరు! గాని వీరు ద్విజవర్గ
ములమధ్య నేల పేర్కొనబడి యుండలేదని శంకింప
నగును. దీనికిసమాధానము కడుసులభము. హైందవ
గ్రంథములలో, ద్విజులే మొదల నుదాహరింపబడినను
మొత్తమున త్రైవర్ణిక సమ్మేళనముగ వర్ణింపబడియు
న్నారు. గాని వారియందలి యంతఃశాఖ లెక్కడను
వేర్వేరుగ పేర్కొనబడియుండలేదు. ఈకమ్మవారును
క్షత్రియాంతర్గతులుగాన వేరుగ పేర్కొనబడియుండ
రైరి. ఇంతియగాని వేరుగాదు. ఇటీవల నచ్చువేయింప
బడిన గ్రంథములలో, కమ్మవారు శూద్రులని వ్రాసి
యున్నారు. ఆ వ్రాతలొకదానితో నొకటి సంబంధము
లేకయుండుటచేతను, నిన్న మొన్నటివగుటచేతను కేవల
నిరాధారములని వేఱుగ చెప్పనక్కరలేదు. మఱియు, నిటీ
వల కొందరు నిఘంటువులలో (కమ్మ, శూద్రులలోని
భేదము) అనివ్రాసి అచ్చువేయించియున్నారు. మరి
కొందరటులని వ్రాసి అచ్చువేయింపక నిర్ణయించియు
న్నారు. ఒకయుదాహరణమునుగూడ నొసంగెదను.

ప్రస్తుతము న తెనాలితాలూకా సంగం దామర్లపురము నందున్న (సర్వజన విద్యాప్రదాయినీ యను) పుస్తక భాండాగారమున నొక హస్తలిఖిత నిఘంటువుగలదు. అందు (కమ్మ-శూద్రులలోని భేదము) అనివ్రాయబడి యున్నది. వేయు నేల కమ్మవారిని శూద్రులుగా జేయ కట్టివన్నిరో యిపుడిపుడు కల్పించివ్రాయుచున్నారు. గాని యిప్పటికి నూరువత్సరముల క్రిందట వ్రాయబడిన గ్రంథములలో, అనగా మనుస్మృతి, అమరము మున్నగు వానిలో కమ్మవారు శూద్రులుగ వర్ణింపబడియుండ లేదు. ఇదియంతయు పరీక్షించినయెడల కమ్మవారిని శూద్రులుగా వర్ణించునాధుని కుల వ్రాతలు సప్రమాణములుగావని విశదము గాగలదు. పర్యవసాన మేమందురా! కమ్మవారు క్షత్రియులనుట కావంతయు సందేహము లేదు. ఇక నీజాతివారికి కమ్మవారనునామ మెట్టుల సిద్ధించెనో, వారికి చౌదరియనుకుల బిరుద మేలవచ్చెనో యొకింత యోచించిచూతము.

## కమ్మవారు చౌదరి

కమ్మవారనువాఖ్య యీజాతికిగలిగిన తెరగును పలువురు పలువిధముల వ్రాసిరి. వానితత్త్వమునొక్కింత పరీక్షించిచూతము. ఆంధ్రులచరిత్ర కమ్మనాటిని పరి

పాలించువారు కమ్మవారైరని వర్ణించియున్నది. కమ్మవారు. కమ్మనాటిని మొట్టమొదట పరిపాలించిన కరికాలచోడుని వంశములోనివాడైన దుర్జయుని సంతతి వారమని చెప్పుకొనుచున్నారు. గావున వారు చోడులలో చేరినవారనుట స్పష్టము. ఈ చోడులు, పరిపాలించిన కాలములో నీకమ్మనాడు ప్రథమమున, కర్మక రాష్ట్రమనియు, పిమ్మట కమ్మరాష్ట్రమనియు, నావెనుక కమ్మనాడనియు వ్యవహరింపబడియున్నట్లు తెలియుచున్నది. చోడులకు పిమ్మట నీదేశమును కాకతీయులు పాలించిరి. ఆవెనుక మహమ్మదీయులు పరిపాలించిరి. దీనినిబట్టి యాదిమపాలకులగు చోడులే తాము పరిపాలించుచుండిన భూభాగమునకు, తమ నూతనమతానుసారము, కూర్మశబ్దభవమగు కర్మకనామం బిడిరనియు, నాకర్మకశబ్దము కాలక్రమమున కమ్మయను తద్భవముగ మారిపోయెననియు దోచుచున్నది. దేశనామమును దేశవాసులే గాక దేశపాలకులుగూడ ధరించుట యాచారముగాన, వారును రానురాను కమ్మనామ వ్యవహ్రియమాణులై యుండనోపుదురు. ఈయూహను బలపర్చుటకు ప్రబలప్రమాణము మరియొకటి చూపట్టుచున్నది. అది యథార్థప్రకాశిక, 8 వ భాగము, 82 వ పేజీలో గాననైయున్నది. అందు 'చౌదరియను నప

నామమును, కూర్మకులావతంసులుమాత్రమే, ధరించుచున్నారనియు, తదితరులు ధరించుటలేదనియు వక్కాణింపబడియున్నది. ఈయభిప్రాయమునే దృఢీకరించుచు మిష్టరు కార్నెజిగారు ట్రైబ్సు అండు కాస్టసు ఆఫ్ ఔదు (అయోధ్య) అను తమ గ్రంధమునందు, కూర్మకులావతంసులలో ధనసంపదల చేకూలమాగుచుండు వారుమాత్రము గౌరవాస్పదముగా చౌదరియను నుపనామమును ధరించుచున్నారు, అని వ్రాసియున్నారు. వారి యభిప్రాయము నింగ్లీషులో నీక్రింద బొందుపరుచుచున్నాను:—

"Kurmis, Well-to-do members of these classes adopt the honorary distinction of chowdhri."

Carnegy's Races, Tribes and Castes of Oudh.

మనదేశపు గమ్మవారుకూడ (చౌదరి) యను బిరుదును వాడుకొను నాచారమును గలిగియున్నారు. గావున వీరును పైనుదాహరింపబడిన కూర్మశబ్దవాచ్యులు నేకవంశజులనుట యసందిగ్ధము. ఇక చౌదరి శబ్దనిష్పత్తి నొక్కింత విచారించుదము. ఈసందర్భమును గురించి

జయార్థప్రకాశిక 1 వ భాగము 81 వ పేజిలో నీక్రింది విధమున వర్ణింపబడియున్నది. దానిని స్థూలముగ నిందుదాహరించెద. చౌదరీ యను శబ్దము "చక్రధారీ" యను సంస్కృత శబ్దమునుండి బుట్టినది. చక్రధారి యందలి చక్రశబ్దము రాష్ట్రము సేన, గ్రామసముదాయము ననువానియందు వర్తించుచున్నది. ఈ చక్రశబ్దముతో ధారణయను నర్థము కలిగిన ధృత్ అను ధాతువును జేర్చి చెప్పుటచే చక్రధారి అను శబ్దము సిద్ధమగుచున్నది. మరియును, సుప్యజాతౌ, ణినిస్తాచ్ఛీల్యే 3.2.78, అను పాణిని సూత్రముననుసరించిణిని (ఇని) ప్రత్యయమును దానికి జేర్చుటవలన చక్రమను శబ్ద మేర్పడుచున్నది. ఇందున ధుర్యం శీలమస్య అను మతుప్ అర్థమునందు చక్రధారిన్ అను నీశబ్దము వచ్చును. దాని నాంధ్రభాషలోనికి మార్చుకొనునపుడు చౌదరియను శబ్దము సిద్ధమగుచున్నది. చక్రమను శబ్దము రాష్ట్రసేనా సమూహాదులయందు వర్తించుచున్నదనుటకు కోశములయం దీక్రిందవిధమున జెప్పబడియున్నది!

శ్లో॥ ధ్వజినీవాహినీ సేనాపృతనానీకి నీచమూః ।
వరూధినీ బలంసైన్యం చక్రంచానీకమస్త్రియాం॥

ఇత్యమరః.

కించ,

చక్రం ప్రహరణేగణే !

రాష్ట్రేసైన్య రథాంగయోః ॥

ఇతిహైమః

ఇందువలన తెలియున దేమనిన, 1. రాష్ట్రసముదాయమును, 2. జనపముదాయమును, 3. గ్రామసముదాయమును, 4. సైన్యసముదాయమును ధరించుటచే చక్రధారియను పేరు సిద్ధించుచున్నది. దీనినిబట్టి చౌదరి యనుచిహ్నము క్షత్రియత్వద్యోతకమని తెలుచున్నది. మరియు, నీనాల్గుసముదాయములు గలవారగుటచేతనే (చౌ అనగా నాల్గు, దారి అనగా ధరించెను అను నర్థమిచ్చు చౌదారి లేక) చౌదరియను నుపనామమును ప్రయోగించుకొనుచుండిరి. ప్రస్తుతమీచౌదరిశబ్దమును రజపూతులు నయితము ప్రయోగించుకొనుచున్నారు. గావున చౌదరి శబ్ద ప్రయోగము గల్గినందున కమ్మవారు క్షత్రియులనుట సువ్యక్తమయియున్నది.

## గోత్రములు

గోత్రమనఁగా, మూలపురుషుఁడని ఒకయర్థము. భరద్వాజ గోత్రమనఁగా భరద్వాజమహర్షి కూటస్థుఁడు

గాకలవారు అని బహువ్రీహిసమాసముచేత నేర్పడిన యర్థము.

గోత్రమనఁగా తన సంతతివలన కలిగిన పుత్రపౌత్రాది పరంపర యని మరియొక యర్థము. భరద్వాజగోత్ర మనగా భరద్వాజ మహర్షియొక్క సంతతికి చేరినవాఁడని తత్పురుష సమాసార్థము.

ఈసిద్ధాంతమును బట్టి, కొందరు, ఋషిగోత్రములుగలవారు మాత్రము ద్విజులనియు నితర గోత్రములవారెల్లరు శూద్రులనియు, కమ్మవారికి ఋషిగోత్రములు లేవుగాన వారు శూద్రులేయనియు వచించుచున్నారు. ఇది సమంజసముగాదు. ఏలనన గోత్రములు మూలపురుషద్యోతక సూత్రములుగ నేర్పరుపబడినవి గాని వేరుగాదు. అవి ద్విజత్వాద్విజత్వనిర్ణయ సమర్థములెంతమాత్రముకావు ఇందునకు దృష్టాంతములు పెక్కులుగలవు. శ్రీభాగవతములో రంతిదేవుని వంశానుక్రమమునందు ముద్గలుడు జనించి బ్రాహ్మణుడయ్యెననియు ఆముద్గలుని సంతతివారు మౌద్గల్యగోత్రజులుగ వ్యవహరింపబడిరనియు తెలుపబడియున్నది. ఈ ముద్గలగోత్రముగల బ్రాహ్మణు లిప్పటికిని యున్నారు. మరియు, క్షత్రియసంజాతుడైన విశ్వామిత్రుని సంతతివారు విశ్వా

మిత్రగోత్రముగల బ్రాహ్మణులైన దాబాలగోపాలరావుంగి యేయున్నారు. ప్రస్తుతకాలమునగూడ నీసిద్ధాంతమునకు వ్యాఘాతములు పెక్కులు కాన్పించుచున్నవి. ద్విజులనబడు వైశ్యులు, (కోమట్లు) ఋషిగోత్ర చిహ్నితులుగాక పలుగోత్రనామములు గలవారై యున్నారు. శూద్రులుగ నెంచబడు భట్రాజులు ఋషిగోత్రములు గలవారై యున్నారు. ఋషిగోత్రములుగలవారే ద్విజులైన వైశ్యులు శూద్రులనియు. భట్రాజులు ద్విజులనియు వ్యవహరింపబడవలసినదే గదా. కావున ఋషిగోత్రములు గలవారే ద్విజులనుట కేవలమిథ్య. ఈ గోత్రప్రవరలు వైదికమతమందెక్కు డభిమాన పురస్సరముగ ప్రచారములో నుండనోపును, గాని బౌద్ధమతమందు గాదు. ఈదేశాదిమవాసులు చాలభాగము బౌద్ధులైయుండి యిటీవల వైదికమత మవలంభించిరి గాన వారికొరకే దేవతాసహస్రనామములో గోత్రములుగా నుపయోగింపబడెను. గాని ప్రప్రథమందు బ్రాహ్మణమతమును స్వీకరించినవారు మాత్రము ద్విజులుగ నెంచబడి పురోహితుని గోత్రము నడికించికొనిరి. దాంట్లవారు, వత్సవాయవారు, మాదపాటివారు, ఋషిగోత్రములు గలిగి యుండుట కిదియే కారణము ఈ మువ్వురును, కమ్మవారును దుర్జయకులాభరణులని పైన నిరూపింపబడి

యున్నదిగదా. అట్టియెడ వీరిలో గోత్రవైవిధ్యముం డుట వారి మతస్వీకరణ పౌర్వాపర్యమును స్పష్టముగ సూచించుచున్నది. ఈపై వాదమువలన ఋషిగోత్రాభావము ద్విజేతరత్వ ద్యోతకముగాదని నిరూపింప బ్రయత్నించినాను.

## ఇదివరలో వ్రాయబడిన

## కమ్మవారి చరిత్రల విమర్శనము

### ఆంధ్రుల చరిత్రము.

ఆంధ్రులచరిత్ర కమ్మనాటిని పరిపాలించిన రెడ్లు కమ్మవారైరనుచున్నది. ఈయభిప్రాయముతో మేమేకీభవింపజాలకున్నాము. ఏలననగా, కమ్మనాడును మొట్టమొదట చోడులు, పిమ్మట కాకతీయులు, నావెన్క మహమ్మదీయులు పరిపాలించిరి. గాని రెడ్లు పరిపాలించినటులనే శాసనమునందును గాన్పింపకున్నది. రెడ్లు కమ్మనాటిని పరిపాలించియేయుండనప్పుడు వారు కమ్మవారైరనుట యెట్లుపొసగును ఈయభిప్రాయము కేవల నిరాధారమని మాతలంపు. మరియు, ఆంధ్రులచరిత్ర 2 వ భాగము, 18 వ పేజీలో "చాళుక్యులు తెలుగు దేశముమీదికి దండెత్తివచ్చియుండిరి. వారితో వచ్చిన

సేనలును, సేనాధిపతులును, మొదట కమ్మనాటిలో నివసించియుండి తరువాత నితరస్థలములకు బోయిరి. క్రొత్తవారికిని ప్రాతవారికిని భేదము తెలియుటకై ప్రజలు కమ్మనాటి వలసవాండ్లను కమ్మవారనియు, నదివరకే తెలుగు దేశమునన్న తెలుగు నాయకులను తెలగాలనియు వ్యవహరింపసాగిరి. నాటినుండియు, కమ్మవారును, తెలగాలును వేర్వేరు తెగలుగా నుండుట తటస్థించినది. కాని క్రీస్తుశకారంభమున వీరును వారు నొక్కతెగగనె యుండిరి" అని వ్రాయుబడియున్నది. ఈయభిప్రాయ మొకింత వినోదకరముగనున్నది. వలసవాండ్రును ప్రాతకాపులు నొక్కతెగవారే యైయుండిరని చెప్పిన యనంతరము వారిద్దరిసంమున భేదముండెననిచెప్పుట జూడ వింతపొడసూపుచున్నది. ప్రాయశః మొట్టమొదటనే యొకవిధమైన భేదముండి తీరవలయును. అటులగాక క్రీస్తుశకారంభమున నుభయులు నొక్కజాతివారుగనే యుండిరందుమేని, వారిద్దరి సందునను సంబంధబాంధవ్యము లుండితీరవలయును. అట్టివేవియునుండినట్లుగ నిరూపించు ప్రమాణము లెక్కడను లభించియుండలేదు. ఈయభిప్రాయదాతలయిన, నట్టివాని నుదాహరించియుండలేదు. కావున నాదును బట్టి జాతినామములు సిద్ధించెననుట సాహసము. అథవా

వచ్చియుండె ననుకొందము. అటులయిన దదితరవర్గముల వారికిగూడ నట్టినామము సిద్ధించియుండవలయును గదా! అట్టి దృష్టాంతము లెక్కడను గాన్పింపకున్నవి మరియు, తెలగాల పూర్వులు కమ్మవారివలె దమ్మ దుర్జయ కులాభరణులుగను, బుద్ధవర్మ వంశజులుగను చేకొనినట్లు కాన్పింపదు ఈయభిప్రాయదాత లట్టి నిదర్శనముల నెందైన జూపింపగలరా! మే మెరింగినంత వట్టు వీరిరువుర మూలపురుషు లెవ్వరు, నేకాలమునను గలిసియుండలేదు. అట్టియెడ వీరిరువురు నొక్కటియనుట యెట్లు పొసగును! అదియునుంగాక, ఆంధ్రులచరిత్ర 2వ భాగము, 222వ పేజీలో "12వ శతాబ్దమునకుబూర్వపుకమ్మవారిచరిత్ర యెక్కడను తెలియవచ్చుటలేదు" అనివక్కాణించియున్నది. అంతట 217 వ పేజీలో 12 వ శతాబ్దమునకే తెలుగునాయకులలో భీమయనాయకుడు కాటయనాయకుడు అను పేరులుగల తెలుగు నాయకులు వేరుగా నుండిరని వ్రాసెను అట్టియెడ నది క్రీ. శ. పూర్వము వారుభయులు నొక్క శాఖవారని యెటుల నిర్ధారణ చేయగలిగెను. 12 వ శతాబ్దమునకు పూర్వపుకమ్మవారి చరిత్ర ఆంధ్రుల చరిత్రకు తెలియదుగదా. తెలియని కాలమును గూర్చి నిర్ధారణచేయబడిన విషయము లసంగతములనుటకు సందేహమేమి. ఈ విషయ

ములన్నియుచూడనా రెండుశాఖలునాదినుండియువచ్చుచున్నవనియు ప్రథమమునవేక శాఖయై మధ్యను చీలలేదనియు రూఢియగుచున్నది. ఒకవేళ "నాయుడు" అను బిరుదును వారుభయులు తమ తమ నామాంతముల ప్రయోగించు కొనుచుండిరి గావున వారిరువురు నొకే శాఖవారందు రేమో! "నాయుడు" అనుబిరుదుగౌరవదాయకమగుటచే బహు వర్ణముల వారు దాని నుపనామముగ ధరించుకొందురు. అంతమాత్రముచే వారెల్లరు నొకేశాఖ గాజాలరు. బలివంశ పురాణములో రెడ్డిబలిజ. కాపుబలిజ, వెలమబలిజ, కమ్మబలిజ యని ప్రయోగించి వారెల్లరు నొక బలిజవంశములోని వారని వ్రాయబడినది. అంతమాత్రముచే నాశాఖల వారు నలుగురు నొకే శాఖయనుట చెల్లనేరదు ఆ శాఖలవారాదినుండియు రాజ్యపరిపాలకులయి యుండుట కూడ క్షత్రియ వర్ణములో నంతశ్శాఖలని మాత్రము వక్కాణింప వచ్చును.

ఆంధ్రుల చరిత్ర 2వ భాగము 271 పేజీలో "చరిత్రమునందు రెడ్లకును కమ్మవారికిని వెలమవారికిని సంబంధము కానబడుచున్నది ఇంతమాత్రముచేత నీ మూడు తెగలవారు నొక్క తెగలోనుండి యేర్పడి

నారని చెప్పుటకు సాధ్యపడదు. ఈమూడు తెగలకు జన్మస్థానములు గొల్లజాతులు పల్లెజాతులునై యున్నవని చరిత్రమునందు దృష్టాంతరములనేకములు గానంబడుచున్నవి. ఆంధ్ర సామ్రాజ్య విజృంభణ కాలమున యదువృష్టి భోజాంధకులనియెడు గొల్లజాతులవారికిని యవన-శకపహ్లవాదులకును గలిగిన సమ్మేళనమువలన నూతన రక్తమీ జాతులయందు ప్రవహింపగా వీరలు విజృంభించి గంగాతీరము మొదలుకొని కన్యాకుమారి వరకు గల దేశమును వేరు వేరు నామములతో వేరు వేరు కాలములందు బరిపాలించుచు వచ్చిరని చరిత్రము సాక్ష్యమిచ్చుచున్నది." అని వ్రాయబడినది. ఇటుల చెప్పుటజూడ నాశ్చర్యమగుచున్నది. ప్రథమమున నీ మూడు తెగలు నొకే తెగగాదని సిద్ధాంతముచేసి యా వెనువెంటనే యీ మూడు తెగలకు జన్మస్థానములుగా గొల్ల, పల్లెజాతులయి యున్నవనుటచే స్వవచనవిఘాతము గలుగుచున్నయది. మరియు "నీ విషయమై చరిత్రమునందు దృష్టాంతము లనేకములు గానంబడుచున్నవి. చరిత్రము సాక్ష్యమిచ్చుచున్నది" యనుటయే గాని యాదృష్టాంతములను, ఆ సాక్ష్యములను, నిరూపింపక పోవుటజూడ గొంత సందేహమగుచున్నది. ఇటుల మారును పేరును లేని చరిత్రాంశములు ఖండనమంద

నాదులకు విసర్జనీయములు. మరియు యదువృష్టి భోజాంధకులె గొల్ల జాతియను నిదర్శనములు లేటపోవుటచేతను యదువృష్ణ్యాదులు వేరు గొల్లజాతి వేరని యిదివరకే యాంధ్రుల చరిత్రవిమర్శనమునందు సిద్ధాంతీకరింపబడి యుండుటచేతను ఇయ్యది యనాలోచితాభి ప్రాయమని సుబోధమగు చున్నది.

ఆంధ్రుల చరిత్ర 2 వ భాగము 271 పేజీలో కమ్మనాటిలో నివసించు చుండిన పల్లవులు కదంబులు చాళుక్యులు రాష్ట్రకూటులు చోడులుగాంగులు మాతంగులు మౌర్యులు మొదలగువారు కొన్నిశతాబ్దములవరకు కమ్మవారని వ్యవహరింపబడు చుండిరని వ్రాయబడి యున్నది. ఈ విషయముగూడ కొంతచిత్రముగనే కాన్పించు చున్నది. కమ్మనాటిలోపల యీ చెప్పిన శాఖలుగాక విప్రులాదిగాగల జాతులెన్నియో నివసించియుండెను. అటుల నివసించిన జాతులన్నియు కమ్మవారని వ్యవహరింపబడక యీశాఖలుమాత్రమే కమ్మవారుగ వ్యవహరింపబడుట కాంధ్రుల చరిత్ర కారణమును తెలిపి యుండలేదు. వీరందరు పాలకులయి యున్నందువలన నాపేరు వీరికి లభించినదని కొందరనవచ్చును. అటులయిన 11 వ శతాబ్దము

మొదలుకొని 1249 సం॥ వరకు నీ కమ్మనాటిని కొణిదెనచోడులు పరిపాలించిరి. వారియనంతరమున నీ దేశమును మహమ్మదీయులు స్వాధీనము చేసుకొను వరకు గాకతీయులు పరిపాలించిరి. వీరందరు గమ్మవారు గావలసినదే గదా! 11 వ శతాబ్దమునకు పూర్వము కమ్మకుల మాన్నటుల దోపదు. అట్టిస్థితిలో నాజాతుల వారందరు పాలకులయి కమ్మవారని వ్యవహరింపబడుట యెటుల సంభవించును. పాలితులా నామమును వహించిరనుట కానాటిలోనున్న జాతులకందరికిని యా పేరు రావలయునుగదా? మరియు దుర్జయవంశజులు కాకతీయులనియు చోడులనియు చాగివారనియు కమ్మవారనియు వేరు వేరు పేరుల బిలవబడుచుండినను వారందరిదియొకే శాఖయగుటచే కమ్మవారని వ్యవహరింపబడియుండవచ్చునుగాని యొరులెవ్వరు నీశాఖలో చేరియుండరు.

అరిస్టాకరుస్స ఆఫ్ నదరన్ ఇండియా:—1908 వ సంవత్సరమున ముద్రితమయిన వడివేలు అనువారిచేరచియింపబడిన "అరిస్టాకర్స్ ఆఫ్ సదరన్ ఇండియా"యను గ్రంథమున ప్రతాపరుద్రునియొక్క కాకతీయమగురవాస్యమయిన కమ్మలు (క్షత్రియులు) శత్రువులహస్తగతమ

గాకుండా గొనిపోవుటచేత ప్రతాపరుద్రుడు సంతసించి వంశ
పారంపర్యముగ వారు కమ్మవారు అను నామము ధరించు
కొనునట్లుగ ననుజ్ఞ నిచ్చెననియు, నందుచే నా శాఖవా
రికి కమ్మవారను నాఖ్య వచ్చెననియు చెప్పబడియున్నది.
గాని యా కమ్మలు శత్రువుల హస్తగతము గాకుండ జేయక
పూర్వము వారే నామముచే వ్యవహరింపబడిరో యందు
వ్రాయబడలేదు. మరియు, ప్రతాపరుద్రునకు పూర్వమే
కమ్మవారను శాఖ యుండినటుల నిదర్శనములుండుటచే
నది యసత్యమనుట స్పష్టము. అదియునుగాక సదరు
గ్రంథములోనే దండకారణ్యమను నరణ్యమున కమ్మ
దీత అను ఋషి తపస్సు చేయుచుండగా ననేకమంది
రాక్షసులు వచ్చి యా మహాముని కష్టపెట్టి తపోవిఘ్న
ము గావించుచుండిరనియు, నంతట నా మహాముని యా
కష్టములన్నియు భరింపజాలక విష్ణువుతో వాని
నన్నిటిని విన్నవించుకొననియు నటు పిమ్మట నా మహా
విష్ణువు, ఆ ఋషిని లక్ష్మీదేవి వద్దకు బంపగా నామె
యాతనికి తన చెవి కమ్మ నిచ్చి యీ కమ్మను నీకడ
నుంచుకొని నూరు సంవత్సరములు తపస్సు చేయుమని
పుత్తెంచెననియు, నా ప్రకార మా ఋషి నూరు సంవ
త్సరములు తపస్సు చేయగా నా కమ్మనుండి ౧౦౦ల మంది
శూరులు బయలుదేరి యా రాక్షసులుండు వనమును

దగులబెట్టి వారలనెల్ల సంహారించి యాకమకీత ఋషియొక్క కష్టములను తొలగించిరనియు నటు పిమ్మట నాఋషి యా శూరులుచేసిన సహాయమునకు మీకు వ్యవసాయము చేసుకొని సుఖముగా జీవించెదరు గాక యని యాశీర్వాదమొసంగి పుత్తెంచెననియు, నదిమొదలుగ నీ యయిదువందల శూరుల సంతతివారందరును లోకులచే కమ్మవారని పిలువబడుచున్నారనియు వ్రాయబడియున్నది. గాని యాఋషియెవరో యాతని కాలమేదో నిర్ణయము చేయబడియుండలేదు. మరియు నా ఋషి తపస్సు విఘ్నముచేయు రాక్షసు లాతడు లక్ష్మీదేవి చెవికమ్మ తెచ్చుకొని దగ్గరనుంచుకొని నూరుసంవత్సరములు తపస్సు జేసికొనిన పిమ్మట 500 మంది శూరులు బుట్టువరకు నేమిచేసిరో నూరుసంవత్సరములు బాధింపకయున్న వారి నాశూరులు చంపుటెట్లనో వివరింపబడియుండలేదు. మరియు నొకచోట మంత్రములను మోయుటచేతను, మరియొకచోట లక్ష్మీదేవి చెవికమ్మనుండి పుట్టి కమ్మకీతయను ఋషియొక్క కష్టములను తొలగించుటచేతను కమ్మవారుద్భవించిరని రెండువిధములుగ చెప్పనీ గ్రంథకారుడం దేది నిజమో, సూచించియుండలేదు. గావున నీవివి కమ్మనామోత్పత్తి తెలియక వ్రాసిన వ్రాతలనియెంచి యా

రెండును విశ్వసనీయములు గావని పాఠకులు తలంప వగును. అదియానుంగాక యీగ్రంథకర్త యీరెండు విషయముల నొకచో వ్రాసి వేరొకచో స్వవచనవ్యాఘాతమును గావించుకొనియున్నాడు. అది యెట్లనిన,

"కమ్మవారు సూర్యవంశపు రాజగు దిలీపుని సంతతివారు. సూర్యవంశజులగు నీకమ్మవారు చంద్రవంశజులగువారితో సంబంధబాంధవ్యములు చేయుచుండుటచే వీరిని "ఉపాయనస్" అనికూడ బిలుచుచుండిరి. వీరి మొట్టమొదటి పురుషుడు ధర్మపాలుడనువాడు. ఇతని గురువు ధర్మశీలుడనువాడు. చంద్రవంశమున బుట్టినవారిలో నొకడు, ఈధర్మపాలుని కుమార్తెయగు కన్యకామణిని బలాత్కారముగా దీసికొని పోవుటకు యత్నించియుండెను. ఆసంగతి నీధర్మపాలుడు గ్రహించియు చంద్రవంశజుడగు నారాజు బలవంతుడై యుండుటచే నాతని నేమియు చేయజాలక యవమానపరుపదలచి యొక నల్లకుక్కకు బాలికావేషమును వేయించి యాతని గృహమునందు విడిచిపెట్టించి యెవరికినిచెప్పక యర్ధరాత్రమున దానును దనబంధువులును గలిసి దక్షిణదిక్కునకు ప్రయాణమై వెళ్లుచుండ నొక నది యడ్డమయ్యెను. దాటుటకు వీలుగాని యొక వంకయు, తెల్లవారినచో శత్రువులు పైబడుదురను

భయ మొకవంకయు బాధించుచుండ నద్దియుదోపక మెట్టకేలకు వారానదియొడ్డున తపస్సుచేయుచుండిన రేణుకా పరశురామసహితుడగు జమదగ్నిమహామునిని జూచి తమ కష్టములను జెప్పుకొని యామహర్షిని ప్రార్థించిరి. అట్టి ప్రార్థనము నామహర్షి యంగీకరించుటచే సమీపముననుండిన రేణుకాదేవి తన చెవిభూషణమగు కమ్మనుతీసి యాధర్మపాలుకు మొదలగువారికిచ్చి నదినిదాటి వెళ్ళవలసినదిగా జెప్పెను. అంతట ధర్మపాలుడు మొదలగువారు పరమానందమును బొంది యాదంపతులకు నమస్కరించి యాకమ్మను హస్తమున ధరించుకొని యచ్చటినుండి బయలువెడలి వచ్చి నదిని దాటి యొడ్డుజేరిరి. అదిమొదలు వీరికి కమ్మవారను నామము ప్రఖ్యాతమయ్యెను" అని యీగ్రంథకర్త వేరొకచో వర్ణించియున్నాడు. సూర్యవంశపు ధర్మపాలుడును పరివారమును రేణుకాదేవి చెవికమ్మ సహాయమున నదిని దాటుటచే కమ్మవారయినయెడల నప్పటి నుండియు కమ్మశాఖ ప్రచారములో నుండవలెను గదా! అందునకు ప్రమాణములు లేవు. ఇట్లొక్కొక గ్రంథకారుడు పలువిధముల వివరించుటనుచూడ. నెవరికిని కమ్మవారి యథార్థజన్మవృత్తాంతము తెలియదని నిశ్చయింపదగియున్నది. ఇది జైనబౌద్ధమతము లంతరించిన

పిమ్మట నేర్పడిన క్రొత్త క్షత్రియవంశమని నేను పైన నిరూపించినవిషయమే యీసందిగ్ధావస్థకు దగిన చికిత్స

## ఆంధ్రుల చరిత్ర.

ఆంధ్రుల చరిత్ర గ్రంథకర్తయగు మ॥రా॥రా॥శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు చతుర్థాన్వయులమని చెప్పకొన్న కమ్మవారితో సంబంధబాంధవ్యముల నెరపి యుండుటచేత కాకతీయులును చతుర్థాన్వయులేయనియు నట్టి కాకతీయులతో సహపంక్తి భోజనము గలిగిన తాము రెడ్డి కమ్మ శాఖలవారికన్న నెక్కువవారనుకొను వెలమవారి కదివరకేదో కళంకము గలదనియు వ్రాసి యున్నారు. ఈయంశమును విమర్శించుచు మ॥రా॥రా॥శ్రీ వేలాల సదాశివశాస్త్రిగారు కాకతీయులు క్షత్రియులని యెన్నెన్నియో దృష్టాంతములతో దృఢపర్చి వారు కమ్మనాటి వెలనాటి కన్యల నుంపుడుగత్తెలుగా జేసికొనిరనియు నాకన్యలకు బుట్టినవారిని తజ్జాతీయులకే యిచ్చి వివాహ మొనర్చుచుండిరనియు కోటకేతరాజాదులట్టులనే యుంచుకొనిరనియు నందుచే గాకతీయుల క్షత్రియత్వమునకు బాధలేదనియు వారిసహపంక్తి భోజనముగలుగుట వెలమవీరుల కితరులకన్న

గౌరవాహాయకమే యనియు నేమేమో వ్రిమ్ముఁరి యభిప్రాయముల వెల్లడించియున్నారు. ఇది చరిత్రా పరిచయమువలన గలిగిన ప్రమాదమని మాతలంపు. ఏలనన కాకతీయ మహాదేవరాజు క్షత్రియ కన్యకయైన బయ్యామాంబను వివాహమాడి యామెనర్ధాంగియనియు పట్టమహిషియనియు వ్యవహరించియున్నారు. ఈదంపతులకు గణపతియను పుత్రుడు మైలమ్మయను కూతురు నుద్భవించిరి. వీరిలో గణపతి దుర్జయకులస్థుడనియు సూర్యవంశపు క్షత్రియుడనియు నీయనయే వేరొకచో వాకొనియున్నారు. గాని మైలమ్మ తల్లి బయ్యామాంబ గాదనిగాని మైలమ్మతల్లియు, గణపతితల్లియు, వేర్వేరనిగాని మైలమ్మతల్లి యుంపుడుగత్తె యనిగాని నిరూపణచేసియుండలేదు. తమయభిప్రాయములకెవ్వియేని యాధారములున్నచో ప్రదర్శింపకుందురా! మరియు గణపతి దేవచక్రవర్తి యర్ధాంగియగు రుద్రాంబిక గణపాంబయను నిరువురు పుత్రికలు గలిగిరనియు అందు రుద్రాంబికయొక్క కొమరితపుత్రుడగు రెండవ ప్రతాపరుద్రుడు క్షత్రియుడనియు నాయనయే యొకచో దెలిపియున్నారు. గాని రుద్రాంబికా, గణపాంబికల తల్లులు వేరనిగాని గణపాంబతల్లి యుంపుడుగత్తెయయిన విధమునుగాని నిరూపణచేసి యుండలేదు. ఇంత

మాతమున గణాంబను క్షత్రియాత్వభంగము గలుగ లేదు అదియునుగాక యుంపుడుగత్తెల గలిగియున్న క్షత్రియులు, వారి నుంపుడుకత్తెలుగనే వ్యవహరించుచు వివాహమాడిన స్వకుల కన్యల పట్టమహిషులనియు సధర్మాంగనలనియు వ్యవహరించుట యాచారముగనున్నది. దీనికి దృష్టాంత మీయన వ్రాతయందే కాన్పించుచున్నది. కమ్మవాడని వ్యవహరింపబడిన కోటకేతరాజు ఉంపుడుగత్తెలగలిగి వారి నుంపుడుకత్తెలుగనే వ్యవహరించినటుల నీయనయే తెలిపియున్నాడు. దీనినిబట్టి నాగులమాంబతల్లిగాని, గణాంబతల్లిగాని యుంపుడుగత్తెలయిన పక్షమున నక్కడనేని నిరూపింపబడియుండరా! అట్టియాధారము లెవ్వియు లేకయే, కమ్మనాటి కన్యలను కాకతీయు లుంపుడుగత్తెలుగా జేసికొనిరనియు నా కన్యలకు బుట్టిన కన్యల తజ్జాతీయులకే యిచ్చి వివాహము జేయుచుండిరనియు, వారు డాంబికముగ కాకతీయుల బంధువులమని చెప్పుకొనుచుండిరనియు వ్రాయుట యవివేకమును బయల్పరచుకొనుటయే. కథాంధరిమాత్రులగు వ్రాయసకాండ్రు కొందరు పక్షపాతముతో స్వామిద్రోహుల దూషించుటను నేనెరుంగుదును. వారెల్లరు దమ నీచవృత్తినిమానుట సర్వపక్ష శ్రేయస్కరమని వారికి నేను హితమొసంగుచున్నాను.

## ఆంధ్రక్షత్రియులు వాదోపవాదములు.

ఇట్టుల నొకరినొకరు దూషింపబడజేయుట వెలమ రెడ్డి శాఖలలో గలిగినది. కొండవీటి దండకవిలలో రెడ్లు వెలమవారిని తక్కువకులముగ వ్రాయించిరి. మఱియు పద్మనాయక చరిత్రలో వెలమవారు ప్రతాపరుద్రునితో సహపంక్తిభోజనము గలిగినందున దా ముత్కృష్టులనియు, రెడ్లు, కమ్మవారు, తక్కువవారనియు వ్రాయించిరి. ఓమ్మట నాంధ్రులచరిత్రలో కమ్మవారు చతుర్థాన్వయులమని చెప్పుకొన్నవారనియు నటుల చెప్పుకొన్నవారిలో కాకతీయులకు సంబంధబాంధవ్యములు గలవనియు, నందుచే కాకతీయులు చతుర్థాన్వయులనియు. చతుర్థాన్వయులయిన కాకతీయులతో సహపంక్తి భోజనము కలిగినదనుటకు పూర్వము వెలమవారి కేదో కళంకముగలదనియు, నాసహపంక్తి భోజనము గౌరవదాయకము గాదనియు, వెలమవారు కమ్మవారివలెనే మిశ్రజాతివారనియు వ్రాయబడినది. అటువెనుక, కాకతీయులు క్షత్రియులేయనియు, తక్కువజాతి స్త్రీలను ఉంపుడుగత్తెలుగా నుంచుకొను క్షత్రియాచారము చొప్పునవారు చతుర్థాన్వయులయిన కమ్మనాటి వేలనాటికన్యల నుంచుకొని యాకన్యలకు బుట్టినవారిని

తజ్జాతీయులకే యిచ్చిరనియు, నందుచే కాకతీయ క్షత్రియత్వమునకు బాధ లేదనియు, క్షత్రియులగు కాకతీయులతో సహ పంక్తిభోజనము వెలమవారికి నితరులకన్న గౌరవదాయకమేయనియు, నాంధ్రులచరిత విమర్శనలో వ్రాయబడినది. ఇత్యాది యింతకుముందే విమర్శింపబడియున్నది. అందు చదువరులకు నిజము తెలియును. ఇట్టుల నొకరినొకరు దూషించుకొని తుదకందరు నవమానము పొందిరి. అది యటులుంచుదు. కమ్మవారికిని కాకతీయులకును బంధుత్వములున్నవనియు కమ్మవారును వెలమవారును మిశ్రజాతి కాననియు నిరూపించు నాధారములుండ కమ్మవారికిని కాకతీయులకును బంధుత్వములు లేవనియు, వెలమవారు మిశ్రజాతివారు కారనియు, రాజ్యపుచేయుటకు కాకతీయవంశములోని వారయిన మండపాటివారి తరపునను వెలమవారి తరపునను "ఆంధ్రక్షత్రియులు, వాదోపవాదములు" అను గ్రంథము నకాలముపుచ్చుకొని బయల్వెడలినది. అందు వెలమవారిని గురించి వ్రాసినవ్రాత లనృతమనుటకు వీలులేదుగాని యితరవిషయములు మాత్రము చర్చనీయములై యున్నవి గాన వాని నొకింత విమర్శించుదము. ఆంధ్రక్షత్రియులు వాదోపవాదములు అను గ్రంథము యొక్క ౩-౪ వ పేజీలలో గణపతిదేవునకు

1. పెద రుద్రాంబిక, 2. చిన రుద్రాంబిక యను ఇరువురు భార్యలుగలరనియు, నందు చినరుద్రాంబికకు పురుషసంతాన మున్నదనియు, పెద రుద్రాంబికకు సంతానములేక, మమ్మడమ్మయను శూద్రకన్యను తెచ్చి పెంచుకొని యామెను క్షత్రియునకు లంచమిచ్చి పెండ్లి చేసినదనియు నందుకు చినరుద్రాంబికతోగూడ క్షత్రియులు అలిగి కోటవిడలిపోయిరనియు, నా చిన రుద్రాంబికపుత్రుడు హరిహరదేవరాజు క్షత్రియులగూర్చుకొని పెద రుద్రాంబిక లేనిసమయములో కోటనాక్రమించుకొనగా నా పెదరుద్రాంబిక వచ్చి సామంతులచే వానిని సాధించినదనియు, పిమ్మట నా పెదరుద్రాంబిక పెంచిన శూద్రకన్యయగు మమ్మడమ్మకు ప్రతాపరుద్రుడను పుత్రుడు గలిగెననియు, రెండవ ప్రతాపరుద్రుడు దటుల బుట్టినవాడగుటచేతనే విద్యానాథమహాకవి యతనిని, సూర్యచంద్రవంశములకు భిన్నమయిన క్షత్రియునిగా వర్ణించెననియు, ఆ చినరుద్రాంబిక సంతతివారు అనగా హరిహరదేవరాజుయొక్క వంశమున బుట్టిన క్షత్రియవంశము వారా దేశమున నున్నారనియు వ్రాసియున్నది. మరియు 0-వ పేజీలో "మమ్మడమ్మను పెంచిన రుద్రాంబిక భార్యగాదు కూతురనుటకు శ్రీవీరభద్రరావుగారు చూపినయాధారములేగాక కొన్ని శిలాశాసనప్రతులను

మేముకూడా సంపాదించి పరిశోధక మహామండలిలో నుంచితిమి. తనూజాతయనుటయే మాకుసిద్ధము" అని వ్రాయబడియున్నది. ఆముమ్మడమ్మను పెంచినది పెదరుద్రాంబిక. పెదరుద్రాంబిక కూతురయినటులయిన చినరుద్రాంబిక భార్యయనుట యెట్లు పొసగును. ఒకవేళ పెదరుద్రాంబికకు చినరుద్రాంబిక పినతల్లియని చెప్పి సమర్థింపబూనెదరు. అయ్యది నిజమని వాదసౌలభ్యము కొరకై యొప్పుకొందము. చినరుద్రాంబిక పుత్రుడగు హరిహరదేవరాజు గణపతిదేవుని పుత్రుడేగదా. అటులయిన గణపతిదేవుని పుత్రుడయిన హరిహరదేవరాజుండగా గణపతిదేవుని కుమార్తెయయిన పెదరుద్రాంబిక పెంచుకొన్న శూద్రకన్యయగు ముమ్మడమ్మకు బుట్టిన ప్రతాపరుద్రుడు రాజ్యార్హు డెట్లయ్యెను. ప్రతాపరుద్రుడు పుట్టువరకు పెదరుద్రాంబిక రాజ్యమెటులనేలెను. అటుల రుద్రాంబిక రాజ్యమేలుచుండి కోటలో లేనిసమయమున క్షత్రియులగూర్చుకొని కోట నాక్రమించుకొనిన హరిహరదేవరాజును పెదరుద్రాంబిక సామముచే సాధించుట యెట్లుగలిగెను. ఈవిషయములన్నియు జూడ, ప్రస్తుతము, కాకతీయవంశము వారమని చెప్పుకొను మందపాటివారు సూర్యవంశపు

క్షత్రియులుగా పరిగణింపబడుచుండుటచేతను, కమ్మవా రట్లు పరిగణింపబడ కుండుటచేతను. ఈ యిరు తెగలు నొక్క-శాఖయని సిద్ధాంతీకరించు ప్రతివిషయమునకువిపరీతార్థములగల్పించి వారు భిన్నులనిరుజువు పరచుటకు కృషిచేయుమహానుభావులు చేసిన కల్పనగాని వేరుగాదని ధృవపడుచున్నది. గణపతిదేవునకు పురుష సంతతి లేదు. రుద్రాంబిక గణపాంబయను నిరువురు కుమార్తెలు గలరు. అందు రుద్రాంబికకు ప్రతాపరుద్రుడు జనించి దౌహిత్రియుముగా గణపతిదేవుని రాజ్యమేలుచు తాను సయితము కమ్మవాడనని చెప్పుకొనియున్నాడు. మరియునా రెండవకుమార్తెయగుగణపాంబనుకమ్మవారనివ్యవహరింపబడిన కోట బేతరాజునకిచ్చిరి. ఇటులనే యాంధ్రుల చరిత్రము, పెక్కు-నిదర్శనములతో రుజువు చేసియున్నది. అదియునుం గాక, "ఆంధ్రక్షత్రియులు వాదోపవాదములు"అను గ్రంథమే 8,9,10 వ పేజీలలో పై విధమున వ్రాసి మరల 68-వ పేజీలో "ప్రతాపరుద్రుడు శూద్రకన్యకకు జన్మించియుండెనని మందపాటివారు చెప్పినమాటలనే వ్రాసితిని. కాని యది సిద్ధాంతముగానేరదు. వారు చెప్పినవిషయములను చెప్పినట్లుప్రదర్శించితిని" అనినుడివి తాను 8,9,10-వ పేజీలలో వ్రాసిన యంశములను ఖండించియున్నది. అయ్యది

గాంచిన చదువరులకు, కాకతీయులను, కమ్మవారికిని భేద మగపర్చుటకొఱ కెన్నివిధముల నెందఱు శ్రమపడుచున్నారో. యెంతెంత కల్పనలు చేయుచున్నారో సుబోధము గాగలదు.

ఆంధ్రక్షత్రియులు, వాదోపవాదములు అను గ్రంథముయొక్క 49-వ పేజీలో "ఇంక గణపతిదేవుడు చతుర్థాన్వయ కన్యలను పెండ్లాడెనని వడ్డమాని శాసనమును, గణపతిదేవుని చెల్లెలు మైలాంబ చతుర్థాన్వయుని పెండ్లాడెనని త్రిపురాంతక శాసనమును, మేనకోడలు చతుర్థాన్వయుని పెండ్లాడెనని మొనమదల శాసనమును చెప్పుచున్నవని శ్రీపంతులుగారు చూపిరి. పూర్వము క్షత్రియులు శూద్రకన్యలను పెండ్లియాడుట వాడుకగలదు. బ్రాహ్మణుడు, క్షత్రియవైశ్యశూద్రకన్యలను, క్షత్రియుడు, వైశ్యశూద్ర కన్యలను పెండ్లియాడవచ్చునని ధర్మశాస్త్రము లున్నట్లు విందుము. ఇది యాచారసంబంధ మయినది గావచ్చును. కావుననే గణపతిదేవుడు, బహుశః భిన్నోదరియగు తన శూద్రసోదరిని శూద్రులకిచ్చుటలోగాని తాను శూద్రకన్యకల పెండ్లియాడుటలోగాని తన క్షత్రియత్వమునకు భంగము గావించుకొనలేదు. మనమీ శాసనముల

నిట్లయిన సమర్థింపవలెను. లేనిచో చతుర్థాన్వయమనగా నప్పటికి శూద్రజాతియనునర్థము వాడుకలేదని యయిన నంగీకరింపవలెను."

అనివ్రాయబడినయంశమును గాంచ మిక్కిలి వినోదము గలుగుచున్నది. ఎక్కువవర్ణము వారు తక్కువవర్ణపు స్త్రీలవివాహమాడు ధర్మమున్నట్లు వీరువిందురట. ఆధర్మానుసారము, క్షత్రియులయిన కాకతీయులు, శూద్రకన్యల వివాహమాడిరట. బలేచిత్రముగానున్నది. ఆంధ్రుల చరిత్రవిమర్శనమునకు ద్విగుణమనిపించిన ఈగ్రంథము. ఆధర్మసూత్రముయొక్క భావమీయనకు తెలిసినట్లులేదు. తనస్వకులకన్యకలవివాహమాడినయనంతరమునతనకన్న తక్కువవర్ణపు స్త్రీలను పెండ్లియాడవచ్చుననుచున్నది. గాని తన కులకన్యకను వివాహమాడక పూర్వమే తన కన్న తక్కువవర్ణపు స్త్రీలను వివాహమాడవచ్చునని గాదు. ఈధర్మము ననుసరించి గణపతిదేవచక్రవర్తి వివాహమాడినట్లైన గణపతి ప్రథమభార్యయెవరో ప్రమాణములతో రుజువుచేయ నాగ్రంథకర్తలే కర్తలు. మరియు, మైలమాంబయును, గణపతిదేవుడును ఏకోదరులు గానట్టులయిన వారిరువుర తల్లులెవరో, గణపతిదేవునితల్లి యేవర్ణపుస్త్రీయో, మైల

మాంబతల్లి యేవర్ణపుస్త్రీయో, సకలజనులు సమ్మతింపగల ప్రమాణములతో విశదీకరించుటకు గ్రంథకర్తగారి యందే భారమున్నది. అదియునుంగాక వాదసాల భ్యార్గము గణపతిదేవుని తల్లి సూర్యవంశపు క్షత్రియ స్త్రీయనియు, మైలమాంబ తల్లి చతుర్థాన్వయులయిన కమ్మవారి కన్యకయని నమ్మెదము. అటులయిన మైలమాంబయు, మైలమాంబ కుమారియగు బయ్యాలమహాదేవియు చతుర్థాన్వయులే గదా. అట్టి చతుర్థాన్వయము గలిగిన బయ్యాలమహాదేవిని కోటకేతరాజు ఎట్లు వివాహమాడెను! కోటకేతరాజుగూడ చతుర్థాన్వయుడేనా! చతుర్థాన్వయుడయిన నతని సంతతివారమని చెప్పుకొను దాంట్లవారు క్షత్రియులెట్లయిరి! లేక కేతరాజు క్షత్రియుడయినచో చతుర్థాన్వయముగల బయ్యాల మహాదేవిని వైవాహికముట్లు చేసుకొనియెను! ఎక్కువవర్ణము వారు తక్కువవర్ణపుస్త్రీల వివాహమాడవచ్చునను ధర్మమననుసరించి వివాహమాడిన నామెను బట్టమహిషిగ నెట్లు వ్యవహరించెను! ఆ కేతరాజే సూరమ్మను, ప్రోలమ్మను, ఉంపుడుగత్తెలుగా వ్యవహరించుటకు కారణమేమి! ఈ బయ్యాలమహాదేవిని వివాహమాడక పూర్వము మరి యెవ్వరిని కోటకేతరాజు వివాహమాడెను! కోటకేత

రాజువలన బయ్యలమహాదేవికి గలిగిన పుత్రులు ఏవ ర్గజు లయ్యెదరు! ఈవిషయంబు నిన్నియు నాగ్రంథ కర్తగారు ప్రమాణములతో విశదీకరింపవలసియున్నది. దీనినిగురించి వారుచెప్పు సమాధానములనుబట్టి జవ్వులు గల్గుచున్నవి. మరియు "కాకతీయులకును, కమ్మ వారికిని సంబంధబాంధవ్యములు గలవని వ్రాసిన యాంధ్రులచరిత్రయొక్క వాక్యమును ఖండించుచు ఆంధ్రుల చరిత్ర విమర్శన గ్రంథము మవి బాంధుత్వములు గావని వ్రాసినది. సమంజసముగా నేయున్న"దని యీ గ్రంథకర్తవక్కాణించుచున్నారు. అందుచే నాంధ్రుల చరిత్రవిమర్శనను ఖండించివ్రాసిన పైచర్చ మొదల నీగ్రంథకర్తగారే భావమును ప్రకటించెదరో చూడ కుతూహలమగుచున్నది.

అదియునుంగాక నాగ్రంథములో 70, 71 వ పేజీలయందు గణపతిదేవ చక్రవర్తి తండ్రియయిన మహాదేవరాజుయొక్క వంశములోబుట్టినవల్యాలదుర్గా కీశ్వరుండగు గుండ్రాజు భార్యవని తెలుపుకొను కోన బుద్దారెడ్డి కూతురగు కుప్పాంబ తన భర్తపేర దానము చేయుచు వ్రాయించిన శాసనము కాన్పించుచున్నది.

అందు చతుర్థకులములోగాక త్రిపోలరాజు (గణపతి
దేవుని తాత) పుట్టెనని వ్రాయంబడియున్నది. ఈ శా
సనమును వీరు నమ్మెదరట. ఎంతవింత. పై వాక్యముల
మనమొకసారి చదువుదము గణపతిదేవ చక్రవర్తి
తండ్రియయిన మహాదేవరాజు వంశములో బుట్టిన
అనగా నర్థమేమి! గణపతిదేవుని సోదరుడు భర్తయని
చెప్పరాదా! కాదు గావున నట్లు చెప్పలేదు........
................................................ .మహా
దేవరాజు శూద్రభార్యా పుత్రుడు గుండ్రాజై యుండ
వలెను" అని వ్రాసియున్నది. ఏ వాద చిల్కా యావాద
పల్కులు బల్కునను సామెత ననుసరించి గాబోలు.
ఈచరిత్ర పల్కు వింతలె యయియుండును అయిన
నేమి! మహాదేవరాజునకు శూద్రభార్యయుండి ఆశూద్ర
భార్యా పుత్రుడే గుండ్రాజను ప్రమాణముండినగదా.
యయ్యది సత్యమనుకొనుటకు వీలగును! పోనిందు వాద
పరిష్కర్తార్థ మది నిజమని యొప్పుకొందము. అటుల
శూద్రభార్యా పుత్రుడయిన గుండరాజుభార్యా, తన
భర్తను, చతుర్థకులమువాడుగా చెప్పిన సరిపోవునుగాని
చతుర్థకులములో కాకత్రిపోలరాజు (గణపతిదేవుని
తాత) పుట్టెనుట ఎట్లుపొసగును! "కాని దద్విజదని

చెప్పుకొనవీలులేదు అప్పటి బ్రాహ్మణు లంగీకరించరు"
అని యీచరిత్రమె తెల్పుచున్నదిగదా. అట్టి స్థితిలో
సూర్యవంశపు క్షత్రియుడైన ప్రోలరాజును చతుర్థకులవ
వాడుగా వ్రాసినపుడు, ఆసూర్యవంశపు క్షత్రియులుగా
యిప్పటి బ్రాహ్మణులుగాని యొప్పుకొనుట యెట్లుగలిగె
ను అప్పటికి చతుర్థాన్వయమునకు శూద్రపరమగు నర్థము
చేయుకొనక యుండుటచేతను, ఆచతుర్థాన్వయ పదమును,
దుర్జయకుల స్థులు బాహాటముగా ప్రయోగించుకొనుట
చేతను, ప్రోలరాజు చతుర్థాన్వయుడని శాసనంబు వ్రా
యించినను గణపతి మున్నగువారు అప్పటి సూర్యవంశ
ముగా పేర్కొనంబడుచున్నను వారు మానము కొరం
చిరిగాని వేరుగాదు

22463